నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శనివారం 27, ఏప్రిల్, 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి తుమ్మల



# రాములోరికి మొక్కి.. గంగమ్మ ను పూజించి..

**మల్లేపల్లిలో ఆలయాల ప్రతిష్ఠ వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి**





2లో

**సూర్య బ్యూరో/కూసుమంచి మేజర్ న్యూస్:** మల్లేపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ సీతారామ ఆలయ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుల వేదాశీర్వచనం పొందారు. అనంతరం ఇదే గ్రామంలో గంగమ్మ తల్లి ఆలయ ప్రతిష్ఠ వేడుక కు హాజరై.. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి..మొక్కుకున్నారు.

# నేను పక్కా లోకల్

- బైటివాళ్లతో మనకు ప్రయోజనం లేదు
- దొంగ మాటలకు, ప్రలోభాలకు లొంగవద్దు
- ధర్మాన్ని, అభివృద్ధిని పట్టించుకోని కాంగ్రెస్, బీఆర్ఎస్
- ములకలపల్లి ర్యాలీలో తాండ్ర వినోద్ రావు



2లో

ఖమ్మం, (సూర్య బ్యూరో): తాను పక్కా లోకల్ అభ్యర్థినని, ఈ గడ్డ బిడ్డగా ఇక్కడి సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరిస్తానని ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు చెప్పారు. తన స్వగ్రామమైన తిమ్మంపేట గ్రామంలో శుక్రవారం నాడు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన వినోద్ రావుకు ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ముల్కలపల్లిలో జరిగిన రోడ్ షో లో ప్రసంగిస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి ఈ భూమి పుత్రుడిగా తాను అహరహం పాటుపడతానని హామీ ఇచ్చారు.



## మంత్రి పొంగులేటి తో కలిసి రఘురాం రెడ్డి పర్యటన

**సూర్య బ్యూరో/ఖమ్మం రూరల్ :** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం ముమ్మరంగా పర్యటించారు. పోలిశెట్టి గూడెంలో కోదండ శ్రీ రామాలయం, రాంక్యాతండాలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాణ ప్రతిష్ఠ వేడుకలకు హాజరై.. ప్రత్యేక పూజలు చేశారు.

2లో



3లో

## మండలంలో ఎమ్మెల్యే మట్టా రాగామయి పర్యటన

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్:** సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగామయి దయానంద్ పెనుబల్లి మండలంలో పర్యటించి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. పెనుబల్లి గ్రామంలో నిశ్చయ తాంబులాల వేడుకలకు హాజరై నూతన దంపతులకు అశ్విర్వదించారు.

## కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు



2లో

సూర్య ప్రతినిధి ఖమ్మం: లోకసభ సాధారణ ఎన్నికలు-2024 పురస్కరించుకొని ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలోని రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాన్ని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు డా.సంజయ్ గేంద్రాజ్ కోల్టే, పోలీస్ పరిశీలకులు చరణ్ జీత్ సింగ్ తో పాటు జిల్లా కలెక్టర్ వీపీ.గౌతమ్,పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సంయుక్తంగా సందర్శించారు.

## కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా కళాశాలలోని అన్ని బ్లాకుల గదులను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఏర్పాట్లకు గాను గదుల విస్తీర్ణాన్ని పరిశీలించారు. పోలింగ్ అనంతరం ఈవీఎం లు భద్రపర్చడానికి స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాళ్లు పరిశీలించారు. భద్రతా తదితర అన్ని చర్యలు పకడ్బందీగా ఉండేట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ సత్యప్రసాద్,యువరాజ్, ట్రైనీ ఏఎస్పీ మౌనిక, రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## విద్యుత్ అంతరానికి సహకరించగలరు ... ఏ ఈ శరత్

**సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్**

సత్తుపల్లి 33/11కేవీ సబ్ స్టేషన్ పరిదిలోని సత్తుపల్లి టౌన్ 2 ఫీడర్ లో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు నిమిత్తం కల్పతరువు రోడ్, మహాత్మ గాంధీ రోడ్ నందు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని ఏఈ శరత్‌బాబు కోరారు.

# నేను పక్కా లోకల్

మొదటి పేజీ తరువాయి

ఈ గడ్డ బిడ్డగా మీ అభివృద్ధికి నాది భరోసా. మీరు జై శ్రీరామ్ అని గట్టిగా నినాదాలు చేస్తే తిమ్మంపేట లో ఉన్న మా ఇంట్లో వాళ్లకు కూడా వినిపిస్తుంది. ఈ ప్రాంతం వాడినైన నాకు ఇక్కడి సమస్యలు తెలుసు. మీరు దీవించి ఢిల్లీ పంపిస్తే మన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాను," అని చెప్పారు. నికార్సైన కాంగ్రెస్ నాయకుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి ని కాదని, స్థానికేతరుడైన వ్యక్తికి కాంగ్రెస్ అధిష్ఠానం టికెట్ ఎలా ఇస్తుందని రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న నేపథ్యంలో తన సొంత మండలంలో తాండ్ర వినోద్ రావు గారు చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. "నేను పక్కా లోకల్. బైటి నుంచి వచ్చిన వాళ్ళం కాదు మనం. మన సమస్యలు మనం పరిష్కరించుకుందాం," అని తన ప్రసంగం చివర్లో కూడా ఆయన నొక్కిచెప్పారు. అదే సమయంలో, ఎవరెన్ని ప్రలోభాలు పెట్టినా లొంగవద్దని ఓటర్లను అభ్యర్థించారు. మోడీ జీ సమర్థ పాలనలో దేశం ప్రగతి పథంలో దూసుకుపోతుంటే తెలంగాణా ఏర్పడిన తర్వాత ఒక్క మంచి విద్యా కేంద్రంగానీ, ఆసుపత్రిగానీ, పరిశ్రమ గానీ ఈ ప్రాంతానికి రాలేదని వినోద్ రావు ఆవేదన వెలిబుచ్చారు. తనకు ఒక అవకాశం కల్పిస్తే ములకలపల్లి ని దేశంలో ఉత్తమమైన మండలంగా, ఖమ్మం నియోజకవర్గాన్ని అగ్రగామిగా మారుస్తానని ఆయన అన్నారు. దక్షిణ అయోధ్యగా పేరున్న భద్రాచలం అభివృద్ధి బీ ఆర్ ఎస్, కాంగ్రెస్ లకు పట్టలేదని కూడా వినోద్ రావు విమర్శించారు. "దేవుడ్ని, ధర్మాన్ని, అభివృద్ధిని ఆ పార్టీలు పట్టించుకోవడం లేదు. ఆరొందల సంవత్సరాల కల అయిన అయోధ్యలో బాల రాముడి ప్రతిష్ఠ జరుగుతుంటే కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ పార్టీలు ఆ కార్యక్రమానికి దూరంగా ఉన్నాయి," అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ, మోడీ జీని ఖమ్మం జిల్లాకు తీసుకురాబోతున్నట్లు చెప్పారు. ఈ రోడ్ షో లో బీజేపీ భద్రాద్రి-కొత్తగూడెం అధ్యక్షుడు రంగా కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, నియోజకవర్గ కన్వీనర్ దుర్గా శ్రీనివాస్, పార్లమెంటు కన్వీనర్ నంబూరు రామలింగేశ్వరరావు, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మద్దాల దేవి, ములకలపల్లి మండల ఇన్చార్జ్ వాసం పోలయ్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ముసలయ్య, మండల అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వెంకట అప్పారావు, ప్రధాన కార్యదర్శులు సీతారాములు, శంకర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# రాములోరికి మొక్కి..గంగమ్మ ను పూజించి..

### మల్లేపల్లిలో ఆలయాల ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమాల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, నాయకులు నెల్లూరి భద్రయ్య, బజ్జూరి వెంకటరెడ్డి, జొన్నలగడ్డ రవి, , రామ్మూర్తి నాయక్, హఫీజ్ ఉద్దీన్, కొప్పుల చంద్రశేఖర రావు, శ్రీనివాసరెడ్డి, తమ్మినేని నవీన్, సూర్య నారాయణ రెడ్డి, పెండ్ర అంజయ్య, సెట్ రామ్ నాయక్, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# మంత్రి పొంగులేటి తో కలిసి రఘురాం రెడ్డి పర్యటన









**సూర్య బ్యూరో/ఖమ్మం రూరల్ :**

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం ముమ్మరంగా పర్యటించారు. పోలిశెట్టి గూడెంలో కోదండ శ్రీ రామాలయం, రాంక్యాతండాలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాణ ప్రతిష్ట వేడుకలకు హాజరై.. ప్రత్యేక పూజలు చేశారు. హరిత గార్డెన్స్ లో కైకొండాయి గూడెం కు చెందిన నాగటి ఉపేందర్ కుమార్తె వివాహానికి హాజరై దీవించారు. శ్రీ లక్ష్మీ చంద్ర గార్డెన్స్ లో కొత్తకొండ కొండల్ రావు కుమార్తె, లక్ష్మీ గార్డెన్స్ లో గుండా దామోదర్ రెడ్డి కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. దానవాయిగూడెంలో చిన్నారి శుభకార్యానికి వెళ్లి దీవించారు.

## నూతన జ్యువెలర్స్ షాప్ ను సందర్శించిన మంత్రి పొంగులేటి, రఘురాం రెడ్డి

**సూర్య బ్యూరో /సత్తుపల్లి మేజర్ న్యూస్:-**

స్థానికంగా నూతనంగా ప్రారంభమైన శ్రీ శ్రీనివాస జ్యువెలర్స్ షాపును రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి శుక్రవారం సాయంత్రం సందర్శించారు. స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి వెళ్లి..పరిశీలించి శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని, మంచి ఆదరణ తో పేరు గడించాలని నిర్వాహకులు బీ.శ్రీనివాసరావు కు సూచించారు. సత్తుపల్లి లో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు మంత్రిని కలవగా..ఖమ్మం ఎంపీగా రఘురాం రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించుకుందాం అని పిలుపునిచ్చారు.



# పలు కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి తుమ్మల

**ఖమ్మం, (సూర్య బ్యూరో)**గొల్లగూడెం రోడ్డు రాఘవయ్య నగర్-6 లో కనపర్తి వెంకటేశ్వర్లు నివాసంలోమంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం 15డివిజన్ పుట్టకోట లో గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొ15 డివిజన్,అల్లిపురం కార్పొరేటర్ రావూరి కరుణ-సైదుబాబు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు .వైరా రోడ్డు అర్బన్ పోలీస్ స్టేషన్ శ్రీ నగర్ కాలని లోఆర్.డి.ఐ. ఓ బ్రాంచ్ నీ ప్రారంభించారు. రఘునాథపాలేం మండలం రాంక్య తండాలో ధ్వజస్థంభం(నాభిశిల) నూతనం గా నిర్మించిన రామాలయం లో సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు సాదు రమేష్ రెడ్డి సీనియర్ నాయకులు గుత్తా వెంకటేశ్వరావు , కార్పొరేటర్లు రావూరి కరుణ-సైదబాబు,కమర్తపు మురళి,చావా నారాయణరావు,ఆళ్ల అంజిరెడ్డి, తల్లాడ రమేష్,తుంపాల కృష్ణమోహన్,దిరిశాల వెంకటేశ్వర్లు, నల్లమల ఆనంద్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.













# నూతన జంటకు ఆశీర్వాదం



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.**

లోక్యాతండా లో జరుపుల కృష్ణ కుమార్తె వివాహాని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు.

# పాపబత్తినికి దక్కిన అరుదైన గౌరవం



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ (26) :**

సత్తుపల్లి నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులుగా కల్లూరు పట్టణంలో గల అంబేద్కర్ నగర్ గ చెందిన పాప బత్తిని నగేష్ నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శాలువాలతో ఘనంగా సత్కరించారు . అనంతరం మీడియాతో నగేష్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ విజయకుమార్ లు నన్ను గుర్తించి నాకు ఈ అవకాశాన్ని కట్టబెట్టినందుకు ప్రత్యేకంగా వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు . అందులో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభిమానులకు కార్యకర్తలకు నాయకులకు అందరికీ పేరు పేరునా కృతజ్ఞతా ధన్యవాదాలు తెలిపారు. నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీపార్టీ అభ్యున్నతకై నా వంతు కృషి చేస్తానని ,ఎప్పుడూ మట్టా దంపతులకు విధేయుడునై ఉంటానని నమ్మకంగా పనిచేస్తానని, పనిచేసే వారిని ఎప్పుడు దయానంద్ తమ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా రంటానికి ఇదే నిదర్శనమని, ప్రతి ఒక్కరూ వారిపై నమ్మకం ఉంచి పనిచేస్తే ప్రతి ఒక్కరిని ముందుకు తీసుకోవటానికి వారు వెనకాడరని ఈ సందర్భంగా నగేష్ తెలియజేశారు రాబోయే పార్లమెంటరీ ఎలక్షన్లో ప్రతి ఒక్కరూ పట్టుదలతో పనిచేసి అసెంబ్లీలో వచ్చిన మెజార్టీ కంటే అధిక మొత్తంలో మెజార్టీ నీ తీసుకురావడం వలన మన ఎమ్మెల్యే కష్టానికి ఫలితం ఉంటుందని, మన నియోజకవర్గం అభివృద్ధికి అందరూ సహకరిస్తారని కనుక మనందరం ఒక సైనికుల వలె పోరాడి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటే మన రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవటం వలన మన దేశానికి మంచి జరుగుతుందని నగేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, బాగం ప్రభాకర్ చౌదరి, శివ నాయక్, శ్రీనివాసరావు, నోటి కృష్ణారెడ్డి, మట్టా రామకృష్ణ, సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్

**సత్తుపల్లి, సూర్య మేజర్ న్యూస్**

గంగారం గ్రామ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు షేక్ సుభాని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కొండపల్లి మహేశ్వరరావు, మారేశ్వరి ల కుమార్తె నిశ్చయ తాంబూలాల కార్యక్రమంలో పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# పచ్చి అబద్ధాలతో కాంగ్రెస్? అధికారంలోకి...

**ఖమ్మం జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజు**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

పచ్చి అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను ఇంకా మభ్యపెడుతున్న అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వ నిజస్వరూపాన్ని ప్రజల్లో చర్చకు పెట్టి మే నెలలో జరగబోవు లోక్ సభ ఎన్నికల్లో డబ్బులు ఎర చూపి ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని రాయన్నపేట గ్రామంలో ఆ పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విలేఖరుల సమావేశంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్రాజు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలైన రూ. రెండు లక్షల రుణమాఫీ, 24 గంటల నాణ్యమైన విద్యుత్, రూ.15వేల రైతు భరోసా, ధాన్యానికి రూ. 500 బోనస్ రూ.4 వేల పెన్షన్లకు సంబంధించిన అంశాలను బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలైనా పథకాల అమలులో విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. నామ గెలుపుకై ప్రచార కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించాలన్నారు. బూత్ కమిటీ నిర్వహణలో నాయకత్వం ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని



ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి నామా గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ప్రతి మండలంలో రెండు చోట్ల ఖమ్మం బిఆర్ఎస్ లోక్ సభ అభ్యర్థి నామా నాగేశ్వరరావు రోడ్ షో ద్వారా ప్రచారం నిర్వహించబడుతుందన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, బి.ఆర్.ఎస్ మండల ప్రధాన నాయకులు చావా హనుమంతరావు, షేక్ హుస్సేన్, వేమూరి ప్రసాద్, జంగా రవికుమార్, ఇటికాల శ్రీనివాసరావు, జెర్రిపోతుల రవీందర్, కాకాని శ్రీనివాస్ రావు, చెల్ది ప్రసాద్, రామడుగు నరేష్, ఉయ్యూరు రాధాకృష్ణ, గద్దల వెంకటేశ్వర్లు, వెంగళ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ ఆపరేటర్ల ప్రదక్షిణాలు

**కంప్యూటర్ ఆపరేటర్ల ఎదురుచూపులు**

**ముదిగొండ మండలం ఎంపీడీవో ఆఫీస్ ప్రజా పాలన అప్లికేషన్లు ఆన్లైన్ చేసిన ఆపరేటర్లకు చెల్లింపులో జాప్యం**

**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:**

ముదిగొండ మండల పరిధిలోని ప్రజాపాలన ద్వారా సేకరించిన అప్లికేషన్లను యుద్ధ ప్రాతిపదికన ఆన్లైన్ పూర్తిచేసిన కంప్యూటర్ ఆపరేటర్లకు ఎదురుచూపులు తప్పడం లేదు. మండల పరిధిలో ప్రజాపాలన ద్వారా సేకరించిన దరఖాస్తులు ఆన్లైన్ చేసేందుకు పలు గ్రామాలలో, నిరుద్యోగ యువకులు, విద్యార్థులు, మహిళలు ఆన్లైన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేశారు. పూర్తి చేసిన ఆపరేటర్లకు డబ్బులు చెల్లించలేదు. దీంతో మండల ఆఫీసులు, చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నా ఫలితం కనిపించడం లేదని వాపోతున్నారు. ఆపరేటర్లకు చెల్లించవలసిన పైసలు ముదిగొండ మండలం ఎంపీడీవో ఆఫీస్ లో మాత్రం జాప్యం జరుగుతోంది. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కంప్యూటర్లు, ల్యాప్టాప్లను అద్దెకు తీసుకొచ్చి ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి ఆన్లైన్ ప్రక్రియ వేగవంతంగా



పూర్తి చేశామని, ఒక్కొక్కరికీ రూ. 5వేల నుంచి రూ.10వేలు చెల్లించాల్సి ఉంది. రెండునెలలు క్రితమే ఎండోమెంట్ ఫామ్స్ డబ్బు లు చెల్లించినట్లు సంతకాలు సేకరించి, మీ అకౌంట్ ఇవ్వండి, చెక్కు రాయాలని ఉదయం వస్తే సాయంత్రం వస్తే ఉదయం కాలయాపన చేస్తూ చెల్లించకుండా జాప్యం చేస్తున్నారని, కొంతమందికి చెల్లించారు, మరి కొంతమందిని జాప్యం జరుగుతుంది. గత ఏడు రోజుల నుండి ఎంపీడీవో ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న ఎవరూ పట్టించుకోవడంలేదని కంప్యూటర్ ఆపరేటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు రావలసిన డబ్బులు వెంటనే చెల్లించాలని ఆపరేటర్లు వాపోతున్నారు.

# మండలంలో ఎమ్మెల్యే మట్టా రాగామయి పర్యటన

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగామయి దయానంద్ పెనుబల్లి మండలంలో పర్యటించి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. పెనుబల్లి గ్రామంలో నిశ్చయ తాంబులాల వేడుకలకు హాజరై నూతన దంపతులకు అశ్వీర్వదించారు. గట్టుగూడెం గ్రామంలో శ్రీ సమ్మక్క సారక్క విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్థసారధి పురం చింతల పాలెం గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి, అంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకటి రామారావు, కాక వెంకటేశ్వర్లు, పంది వెంకటేశ్వరావు, పొట్లపల్లి వెంకటేశ్వరావు, భుక్యా కృష్ణవేణి, చీకటి నరసింహారావు, పసుమర్తి విశ్వనాదం, గోదా చెన్నారావు, వేముల కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.







# ఎన్. సి. సి. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా బేతంపూడి

**సత్తుపల్లి, సూర్య మేజర్ న్యూస్**

ఎన్. సి. సి. మండల అధ్యక్షులు రవి కిరణ్ పాల్ అధ్యక్షతన బైబిల్ మిషన్ ప్రార్ధనా మందిరములో జరిగిన సమావేశములో జాతీయ పొలిటికల్ వింగ్ అధ్యక్షులు అలవాల కరుణాకర్ మాట్లాడుతూ సోమవారం జరిగే క్రిస్టియన్ మైనార్టీ సమావేశం ను జయప్రదం చేయాలని, 1000 మంది పాస్టర్స్ తో జరిగే ఈ సమావేశానికి అందరూ సహకరించాలన్నారు. అనంతరం,బైబిల్ మిషన్ సేవకుడు రెవ, వరప్రసాద్ ని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా కరుణాకర్ నియమించారు. ఈ కార్యక్రమములో ఎన్. యాకబు, ఏ. శాంసన్, యస్. మాథ్యూస్, కె. దేవసహాయం, సి. హెచ్. జాన్ మార్కులు, ఈ. దానియేలు, ఈ, దేవసాయం తదితరులు పాల్గొన్నారు .



# పి.ఆర్ సి.కమిటీకి ప్రతిపాదనలు

**సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్**

రెండవ పి ఆర్. సి . చైర్మన్ శివ శంకర్ తో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి,రాష్ట్ర సెక్రెటరీ జనరల్ సీ చంద్రశేఖర్ నాయకత్వంలో ఏడుగురు సభ్యుల బృందం హైదరాబాదులో సమావేశం అయ్యారు.ఈ వివరాలను అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి,బద్రుద్దీన్ లు శుక్రవారం సంఘ సభ్యులకు తెలియ చేసారు.రెండవ పీఆర్సీ కమిటీకి అందించిన సంఘ ప్రాతినిధ్యంలో పెరుగుచున్న ధరలు , విద్య,వైద్యం వంటి ఇతర ఖర్చులను దృష్టిలో పెట్టుకొని 2023 జూలై నుండి అమలు కావలసిన పి.ఆర్ సి ఫిట్మెంట్ ను ప్రస్తుతం ఉన్న డీ . ఏ.కు 2023 జూలై నాటికి పెండింగులో మూడు డి . ఏ లు కలిపి 40 శాతం పిట్మెంట్ తగ్గకుండా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కోరారు.అదేవిధంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందించాలని కోరారు.పెన్షన్ కమ్యూటేషన్ 15 సంవత్సరాల నుండి 12 సంవత్సరాలకు తగ్గించాలని కోరుతూ అందుకు అవసరమైన సాంకేతిక అంశాలు వివరించారు.విద్యాశాఖలో 1984 నుండి తెలంగాణా ప్రాంతంలో పనిచేసిన సుమారు 11 వేల మంది స్పెషల్ టీచర్స్ కు ఆంధ్రప్రదేశ్ లో 28 జి.ఓ ప్రకారం ఇచ్చిన విధంగా స్పెషల్ టీచర్స్ గా పనిచేసిన కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేసి పెన్షనరి బెనిఫిట్ కలిగేలాగ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయమని పి ఆర్ సి కమిటీ నీ కోరారు.గ్రాట్యుటీ రూ 25 లక్షలకు పెంచాలని,అన్ని జిల్లా కేంద్రాల్లో వెల్ నెస్ సెంటర్స్ ఏర్పాటు చేయాలనీ,జిల్లా కేంద్రాల్లో పెన్షనర్స్ హెూమ్స్ తదితర 29 అంశాల గురించి పి ఆర్. సి చైర్మన్ తో చర్చించామని తెలిపారు పి.ఆర్. సి చైర్మన్ శివశంకర్ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఈ చర్చల్లో రాష్ట్ర కమిటీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి ,రాష్ట్ర సెక్రెటరీ జనరల్ సి.చంద్ర శేఖర్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు శంకర్ రెడ్డి , పైడిపల్లి శరత్ బాబు ,నరసింహారావు, రెండవ పి ఆర్ సి కమిటీ సభ్యులు రామయ్య పాల్గొన్నట్లు తెలిపారు.



# 30 లోపు పోలింగ్ స్లిప్పులు పంపిణీ చేయాలి

**మండల కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి,ఎంపీడీఓ యం.యర్రయ్య**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల కు సంబంధించిన పోలింగ్ స్లిప్పులను ఈ నెల 30 లోపు ప్రతీ ఓటరు కు అందించాలని నేలకొండపల్లి మండల కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి,ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని మంగాపురంతండా లో శుక్రవారం పోలింగ్ స్లిప్పులను ఇంటింటా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బీఎల్ వోలు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పోలింగ్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమం ను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పంపిణీ లో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. గ్రామాలలో ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.కోడ్ ఉల్లంఘిస్తే.ఎంతటి వారైనా సరే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి. బీఎల్వో తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయం కోసం గడపగడపకు విస్తృత ప్రచారం



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

ఏప్రిల్ 26 ఖమ్మం నగరంలో 52 డివిజన్ పరిధిలో బూతు నెంబర్140, 180,181,178,188 బూతులో గడపగడపకు బిజెపి కార్యక్రమం కొప్పుల లక్ష్మీనరసింహారావు టూ టౌన్ ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. బూతులు వారిగా మహిళలకు బొట్టు పెట్టే కార్యక్రమం, కరపత్రాలు డోర్ స్టిక్కర్ ఇంటింటికి పంపిణి చేయటం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో బూత్ దాదాపుగా 52 డివిజన్ పూర్తిస్థాయిలో ఫోన్ నెంబర్స్ సమీకరణ ప్రతి ఓటర్నికలిసే ప్రయత్నం జరిగింది. కావున ఈసారి బిజెపి ఖమ్మం ఖిల్లాపై బీజేపీ జెండా ఎగరడం



ఖాయమని కొప్పుల అన్నారు ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు మహిళా కార్యకర్తలు సీనియర్ నాయకులు ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది యొక్క కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొప్పుల లక్ష్మీ నరసింహ సీనియర్ నాయకులు దాసరి మధు, అధ్యక్షులు ఆలేటి రవితేజ, బర్ల రవిబాబు, సిరపంగి నాగరాజు, ఫిరంగి శ్రీనివాసరావు, దాసరి సాయి, బిఎల్ ఏ లు బూత్ కోఆర్డినేటర్ మహిళా కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉపాధి హామీ పని దినాలు - కూలీ పెంచాలి - బీరెల్లి

**పెనుబల్లి, సూర్య మేజర్ న్యూస్...**

పెనుబల్లి మండలం ఉపాధి హామీ చట్టం పని 200 రోజులు కల్పిపించాలని రోజు కూలి రూ. 600 ఇవ్వాలని ఏఐపీకేఎంఎస్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు బీరెల్లి లాజర్ డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రగతి శీల కిసాన్ మజ్దూర్ సంఘం పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పెనుబల్లి మండల అభివృద్ధి అధికారి సూపర్డెంట్ జె. అచ్యుతావలికి ప్రతినిధి బృందం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బీరెల్లి లాజర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు గ్రామాలలో 200 రోజులు కల్పించాలని రోజు కూలి రూ.600 ఇవ్వాలని మీటర్లు కొలతలు పెట్టడం వలన ఉపాధిహామీ కూలీలు తక్కువ వేతనంతో నష్టపోతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వేసవికాలంలో పని ప్రదేశంలో టెంట్ సౌకర్యం ఏర్పాటు చేసి మెడికల్ కిట్టు ఓఆర్ఎస్ ప్యాకెట్లు మంచినీళ్లు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేసి పనికి సంబంధించిన పనిముట్లు గడ్డ పలుగు, పార, కట్టలు ప్రభుత్వమే సప్లై చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ డివిజన్ ఉపాధ్యక్షులు నారుమళ్ళ మంగయ్య, మండల నాయకులు కట్ల ప్రసాద్, జి. వరప్రసాద్, ఐఎఫ్టియు నాయకులు కే. రమేష్ పాల్గొన్నారు.



# పరీక్ష తప్పిన విద్యార్థులు అధైర్య పడవద్దు...!!!

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



ఇంటర్ ఫలితాలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులందరికీ బోనకల్ ఎస్సై మధుబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం సూర్య మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ ఇంటర్ ఫలితాల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు ఎవరు అధైర్య పడవద్దు అని నిరాశకు లోనై క్షణికావేశంలో ఎటువంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని అన్నారు. పరీక్ష తప్పినంత మాత్రాన జీవితం కోల్పోయినట్లు కాదని కొత్త అవకాశాలను సృష్టించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. తల్లిదండ్రులు వారి వారి పిల్లలకు మనోధైర్యాన్ని ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశ భవిష్యత్తు నిర్మాణంలో యువత కీలకపాత్ర అని చిన్నచిన్న కారణాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. పరీక్షల్లో తప్పి జీవితంలో విజయం సాధించిన వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని హితబోధ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు సైతం ఈ సందర్భంగా పలు సూచనలు తెలిపారు. ఫలితాల్లో తప్పిన పిల్లల పట్ల కోపాన్ని చూపకుండా వారి భవిష్యత్తుపై భరోసా అందించాలని కోరారు.

# డిసిసిబి పామాయిల్ రుణాలపై అవగాహన సదస్సు




**సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్**

అర్హులైన ఆయిల్ ఫామ్ రైతులు రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని డిసిసిబి నోడల్ ఆఫీసర్ ఏజీఎం అజయ్ రెడ్డి తెలియజేశారు. స్థానిక డిసిసిబి బ్యాంక్ నందు నిర్వహించిన అవగాహన సదస్సులో డిస్టిక్ మేనేజర్ భారతి మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు కోసం అవసరమైన రుణాలను మంజూరు, ఆయిల్ ఫామ్ సాగు విధి, విధానాలపై ఆమె తగు సూచనలు చేశారు . ఏజీఎం అజయ్ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ కంపెనీలు ఆయిల్ ఫామ్ సాగు చేసే పరిధిలోని వారికి ట్రై పార్టీ అగ్రిమెంట్ చేసుకొని నగదును ఏ బ్యాంకు ద్వారా జమ చేస్తున్నారో అట్టివారికి డిసిసిబి ద్వారా రుణములు మంజూరు చేసే విధివిధానాలపై అవగాహన కల్పించారు. అర్హులైన వారు ఆయిల్ ఫామ్ సాగుకు అవసరమైన రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మేనేజర్ ఎం రజిత, డి రాకేష్, రైతులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

# దేవాలయం నిర్మాణానికి శంఖుస్థాపన

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని బైరవునిపల్లి లో యాదవ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న శ్రీగంగమ్మ తల్లి,పోతురాజు స్వామి దేవాలయం కు శుక్రవారం శంఖుస్థాపన చేశారు. సంఘం పెద్దలు సాంప్రాదాయం గా కార్యక్రమం ను వేడుకగా నిర్వహించారు.దేవాలయం నిర్మాణం ను శర వేగంగా పూర్తి చేయాలని నిర్వహణ కమిటి తీర్మానించింది.ఈ కార్యక్రమంలో పలువురు యాదవ్ సంఘం పెద్దలు పాల్గొన్నారు



# రహదారిని మూసివేసి అర్హత అటవిశాఖకు ఎక్కడిది

**-పరిదిదాటి ప్రవర్తించడం అటవీశాఖ అధికారులకు తగదు.**

**-ప్రజల ఇబ్బందుల దృష్ట్యా రహదారిని తక్షణమే పునరుద్ధరించాలి**

**-సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం.**

**-బారి గేట్లు తొలగించకపోతే ప్రత్యక్ష ఆందోళనకు సిపిఐ సిద్ధం.**

**-అటవీశాఖ తీరుపై మున్సిపల్ కమిషనరుకు ఫిర్యాదు చేసిన సీపీఐ నేతలు.**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - పాల్వంచ నడిబొడ్డున పలు కాలనీలు బ్యాంకులు ప్రభుత్వ కార్యాలయాలు ఆసుపత్రులను కలిపే ప్రధాన రహదారిని మూసివేసే అర్హత అటవీశాఖకు ఎక్కడదని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక ఫారెస్ట్ రోడ్డులో అటవీశాఖ అక్రమంగా బారి గేట్లు తో రహదారి మూసివేసిన విషయం తెలుసుకున్న సీపీఐ నాయకులు రహదారిని పరిశీలించి స్థానికులతో కలిసి మున్సిపల్ కమిషనర్ ను కలసి సమస్యను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల్వంచ పంచాయితీ కాలం నాటి నుండి ప్రజలు నిత్యం తమ పనుల మీద ఈ రహదారిగుంటనే రాకపోకలు సాగిస్తూ ఉంటారని, అటవీశాఖ అధికారులు తమ ఇష్టానుసారంగా రహదారిని మూసివేయడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని అన్నారు. తమ పరిదిదాటి అటవీశాఖ అధికారులకు ప్రవర్తించడం తగదుని, తమ ఇష్టానుసారం వ్యవహరిస్తున్న అటివిశాఖ అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్ స్థానిక శాసనసభ్యులకు ఫిర్యాదు చేయబోతున్నట్లు తెలిపారు. మున్సిపల్ శాఖ అధికారులు ప్రజల ఇబ్బందుల దృష్ట్యా రహదారిని తక్షణమే పునరుద్ధరించాలిని లేనిపక్షంలో పోరాటం తప్పదని హెచ్చరించారు. అటవీశాఖ అధికారుల తీరులో మార్పు రాకుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని అన్నారు. అనంతరం స్థానిక ప్రజలతో కలిసి మున్సిపల్ కమిషనర్ స్వామికి వినత్పత్రం అందించారు. అటవీ శాఖ అధికారులు పెట్టిన బారి గేట్లు 24 గంటల్లో తొలగించకుంటే ప్రత్యక్ష ఆందోళనకు సిపిఐ సిద్ధంగా ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, దుర్గిరాల సుధాకర్, వీ పద్మజ, శనగారపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, గాలి పద్మ, లక్ష్మీ, ఎస్ కే పాషా, జకరయ్య, వైఎస్ గిరి, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ పూర్తి

### -జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల తెలిపారు . శుక్రవారం ఐ డి ఓ సి వీడియో కాన్ఫరెన్స్ సమావేశమందిరం లో ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ రామ్ కుమార్ గోపాల్ ఐ ఆర్ ఎస్ తో కలిసి ఎన్ఐసి వారు రూపొందించిన సాఫ్ట్ వేర్ వినియోగిస్తూ ఆన్లైన్ లో పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ జిల్లాలో కొత్తగూడెం , ఇల్లందు, పినపాక, భద్రాచలం, అశ్వరావుపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 962 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 9 ఆక్సిలరీ పోలింగ్ స్టేషన్లు ప్రపోజల్ నిమిత్తం రాష్ట్ర ఎన్నికల అధికారి కి పంపడం జరిగినదని తెలిపారు. రెండవ రాండమైజేషన్ ప్రక్రియలో భాగంగా 1162 ప్రిసైడింగ్ అధికారులు, 1162 సహాయక ప్రిసైడింగ్ అధికారులు, 2324 ఓపిఓలు ను కేటాయించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. ఈ సమావేశంలో ఎలక్షన్స్ సూపరింటెంట్ ధారా ప్రసాద్, ఎన్ఐసి డిఐఓ సుశీల్ కుమార్, డిఎల్ఎంటి పి .సాయి కృష్ణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

### -డిఎల్పిఓ రాజీవ్ కుమార్..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- వేసవికాలం దృశ్య గ్రామాల్లో నీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డీఎల్పిఓ రాజీవ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో అయన పర్యటించి డంపింగ్ షెడ్, స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలను పరిశీలించారు. అన్నపురెడ్డిపల్లి పంచాయతీ ఏర్పాటుచేసిన నర్సరీని పరిశీలించి సంతృప్తి చెందారు. డంపింగ్ షెడ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని. ప్రకృతి వనాల్లో మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు నీటిని సప్లై చేయాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, తదితరులు అన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

### -30 లీటర్ల నాటుసారా స్వాధీనం

### -800 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

### -ముగ్గురు వ్యక్తులు అరెస్టు

బూర్గంపాడు, సూర్య(మేజర్న్యూస్) - మండలంలోని సారపాకలో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ సీఐ రహీమున్నీసాబేగం ఆదేశాల మేరకు ఎస్సై అల్లూరి సీతారామరాజా ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సారపాకలో ఆటోస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న ముగ్గురిని విచారించి వారి వద్ద 30 లీటర్ల నాటుసారాను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నాటుసారా తయారుచేసేందుకు సిద్ధం చేసిన 800 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. ఆ ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై తెలిపారు. గుడుంబా తయారీ, విక్రయాలకు పాల్పడితే శాఖాపరంగా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



## వైభవంగా ముత్యాలమ్మ అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమం...

### -అమ్మవారిని దర్శించుకున్న పలువురు..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్న్యూస్) - మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో శుక్రవారం ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరిగింది. ముత్యాలమ్మ దేవాలయ నిర్మాణ దాత, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, శివాలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అర్చకులు ప్రసాద్ చారి ల అర్చక బృందంతో వేదమంత్రోచ్చారణలతో ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించి పూజలు చేశారు. గత మూడు రోజుల నుండి గణపతిపూజలు, ప్రాణ ప్రతిష్ట యజ్ఞం, హెూమాలు, అమ్మవారి గ్రామ సేవ చేశారు. , అనంతరం పూర్ణాహుతితో ముగించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ, మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, కాంగ్రెస్ జిల్లా నాయకులు పర్సా వెంకటేశ్వరావు, ఎంపీటీసీ అయిలూరి కృష్ణారెడ్డి, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఎస్సీ కాలనీలో నూతనంగా ముత్యాలమ్మ ఆలయం నిర్మాణం చేపట్టి ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించినందుకు ఆలయ ప్రదాత మారగాని శ్రీనివాసరావును ఎస్సీ కాలనీ వాసులు శాలువా కప్పి పూలు జల్లుతూ సత్కరించారు. ఈ సందర్భంగా నూతన ఆలయ నిర్మాణ ప్రదాత మారగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవాలయ ప్రాంగణంలో ఉంటే దైవచింతలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో ఆధ్యాత్మికత పెంపొందించేందుకే నూతన దేవాలయాల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో నూతన ముత్యాలమ్మ ఆలయ నిర్మాణం కొరకు గ్రామస్తులతో కలిసి భూమి పూజ చేసి ఆలయ నిర్మాణం కొరకు ముగ్గు పోశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం



కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని అనంతారం కొత్తూరు గ్రామం నందు పాయం బాబు,కాంత దంపతుల కుమారుడు సమ్మయ్య,దీపిక ల వివాహ వేడుకలో పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రములు అందించి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం మణుగూరు మండలంలోని సమితి సింగారం పంచాయితీ పద్మశాలి భవన్ ఫంక్షన్ హాల్ లో కొమరబోయిన వెంకట బాలకృష్ణ - అనంత లక్ష్మి దంపతుల కుమార్తె మౌనిక ( కుసుమ శ్రీ ) - రవితేజ వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ , ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్న కోనేరు...!

**– నేడు సిఎం రేవంత్‌రెడ్డితో సమావేశం**
**– బిఆర్ఎస్‌కు భారీ షాక్ ఇవ్వనున్న నేతలు**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకోనున్నారు. ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న కొంతమంది నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. అలాగే కోనేరు సత్యనారాయణ బిఆర్ఎస్‌కు రాజీనామా చేయడానికి సిద్ధం కావడంతో బిఆర్ఎస్‌కు కొత్తగూడెం నియోజకవర్గంలో భారీ షాక్ ఇచ్చినట్లు అవుతుంది. కోనేరు చిన్ని తొలుత టిడిపి జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతూనే ఆ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. ఆ పార్టీలో కూడా జిల్లా అధ్యక్షులుగానే కొనసాగుతూ 3 నెలల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ అగ్రనేతల సమక్షంలో బిజెపికి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ప్రస్తుతం పార్లమెంట్‌కు జరుగుతున్న ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు కోనేరు చిన్ని పట్ల చిన్నచూపు చూస్తున్నారన్న భావనతో ఆ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా దూరంగా ఉంటూ వచ్చారు. పార్లమెంత్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కోనేరు చిన్నిని కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జీ ఇవ్వకుండా అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జీగా నియమించడంతో ఆయనలో



అసంతృప్తికి కారణమైంది. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి ఓటమి పాలైన అభ్యర్థులకు పార్టీ ఇంచార్జీ బాధ్యతలు అప్పగించేంది లేదంటూ మాజీ ముఖ్యమంత్రి ఆ పార్టీ అదినేత కెసిఆర్ ఇప్పటికే ప్రకటన చేశారు. అయినప్పటికి పార్లమెంట్ ఎన్నికలబరిలో దిగుతున్న నామా నాగేశ్వరరావుతో పాటు ఇతర నాయకులు సైతం గత ఎన్నికల్లో ఓటమి పాలైన మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఇంటికి వెళుతూ పార్టీకి సంబందించిన ప్రణాళికలను రూపొందించుకునేందుకు చర్చించడాన్ని కోనేరు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తన తండ్రి స్వర్గీయ కోనేరు నాగేశ్వరరావు కొత్తగూడెం నియోజకవర్గం నుండి 3 సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందడమే కాకుండా రాష్ట్రమంత్రిగా పదవుతు నిర్వహించారు. కోనేరు కుటుంబానికి కూడా కొత్తగూడెం నియోజకవర్గంలోని ప్రజలతో తత్సంబందాలు ఉన్నప్పటికి కోనేరుకు తగిన ప్రాదాన్యత ఇవ్వడం లేదని మదన పడుతున్న విషయం ఆయన వర్గీయుల ద్వారా తెలుస్తోంది. కాగా కోనేరు చిన్ని బిఆర్ఎస్ పార్టీలో కొనసగాగడం ఇష్టం లేకపోవడంతో పాటు తగిన ప్రాధాన్యతను ఇవ్వకపోవడమే పార్టీకి రాజీనామా చేసే యోచన ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆ పార్టీ అభ్యర్థికి కేవలం 35 వేల ఓట్లు మాత్రమే రావడంతో గత ఎన్నికల్లో పనిచేసిన నాయకులు వారి అనుచరులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరడం బిఆర్ఎస్‌కు తీవ్రనష్టం జరిగే ప్రమాదం లేకపోలేదు. గత ఎన్నికల్లో ఓటమి చవిచూసిన బిఆర్ఎస్ పార్టీ జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మరింత బలోపేతం అవుతుందని బావించిన పార్టీ నాయకత్వానికి వరుస రాజీనామాలతో మరింత ఇరాకటంలో పడే ప్రమాదం నెలకొందని చెప్పవచ్చు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఈ నెల 27న కోనేరు సమావేశమై సమాలోచనలు జరిపి కాంగ్రెస్‌లో చేరేందుకు నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## పోలారంలో మేడే పోస్టర్ల ఆవిష్కరణ.



–ఇల్లందుటౌన్,(మేజర్ న్యూస్) – ప్రపంచ కార్మిక దినోత్సవం 138వ మేడేను జయప్రదం చేయాలని కోరుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్ టి యు)తెలంగాణ రాష్ట్ర కమిటీ ముద్రించిన వాల్ పోస్టర్లను శుక్రవారం ఐఎఫ్టియు నేతలు ఇల్లందు మండలపరిధిలోని పోలారంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొక్కు సారంగపాణి మాట్లాడుతూ బీజేపీ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలను తీవ్రతను చేస్తూ138వ మేడేను జరపాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పందిర్లపల్లి వీరన్న, పందిర్లపల్లి శ్రీను,శ్రీరామ్ యాకస్వామి,మద్దెల రవి,తేలే శ్రీను,ఈసాల రమేష్,పందిర్లపల్లి కోటయ్య,గాలి సత్యం, ఈసాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీలకు రోజుకు రూ 750 లు ఇవ్వాలి

**–ఏఐకేఎంఎస్–ఐఎఫ్‌టియు.**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ఉపాధిహామీ కూలీల లకు రోజుకు రూ 750 లు ఇవ్వాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టియు)జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఇల్లందు మండలం పోచారం గ్రామపంచాయతీలో యదల్లకుంటలో పనిచేస్తున్న ఉపాధిహామీ కూలీలతో ఏర్పాటుచేసిన గ్రూప్ మీటింగ్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పలుగులు, పారలు,తట్టలు ఇవ్వాలని, అలవెన్ప్‌ను పునరుద్ధరించాలని, సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని, ఎన్ఎంఎంఎస్ ల నుండి ఏపీఓల వరకు సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐకేఎంఎస్ గ్రామ నాయకులు వార్డ్ మెంబర్ రాజాలు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో సర్పంచ్ వాంకుడోత్ శ్రీను, పివైఎల్ మండల కార్యదర్శి వాంకుడోత్ మోతీలాల్ నాయకులు తుడుం శ్రీను, జరుపుల రాంబాబు, వెంకట్రావు, రాము,లక్ష్మ, దేవుల తదితరులు పాల్గొన్నారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులు ఈ నియమాలు పాటించాలి

**– ఎంపీఓ వెంకటేశ్వరరావు**



పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రజలకు పూర్తిస్థాయిలో స్వచ్ఛమైన తాగునీరు అందించాలని, నీటికి కచ్చితంగా క్లోరినేషన్ చేయాలని మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులకు పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు సూచించారు. శుక్రవారం మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీల పరిధిలో ప్రజలకు మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వహకులు స్వచ్ఛమైన నీటి నిబంధనలు పాటించాకే సరఫరా చేయాలని సూచించారు. గ్రామపంచాయతీలలో చలివేంద్రాలకు సైతం స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయాలన్నారు. ఈ సమావేశంలో సెక్రటరీ జైపాల్ రెడ్డి, మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## నామినేషన్ విత్ డ్రా చేసుకున్న నాగా సీతారాములు

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – ఖమ్మం పార్లమెంట్ స్థానానికి నాగా సీతారాములు పార్లమెంట్ స్థానం నుండి బరిలోకి దిగాలని ఆశపడ్డారు. బుధవారం మంచిరోజు కావడంతో ఆయన అనుచరులు దాఖలు చేశారు. కానీ అధిష్టానం ఆయనకు టికెట్ నిరాకరించి.. రామసహాయం రఘురాంరెడ్డికి కేటాయించింది. దీంతో రంగంలోకి దిగిన పార్టీపెద్దలు ఆయనతో చర్చించారు. నామినేషన్ విత్ డ్రా చేసుకుని.. పార్టీ ప్రకటించిన అభ్యర్థికి సపోర్ట్ చేయాలని కోరారు. దింతో నామినేషన్ ఉపసంహరించుకుని రామసహాయం రఘురాంరెడ్డికి సపోర్ట్ చేస్తానని ప్రకటించారు. తనకు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తన అభిమానులు, శ్రేయోభిలాషులందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## పి.హెచ్.సిలలో సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు

**– జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ జేవీఎల్. శిరీష**
**– కొత్రమారం, రొంపేడు పి.హెచ్.సి లను ఆకస్మికంగా తనిఖీ**



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – వేసవి తీవ్రత దృశ్యా వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, పి.హెచ్.సిలలో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ జేవీఎల్. శిరీష స్పష్టం చేశారు. శుక్రవారం ఇల్లందు మండలంలోని కొమ్రారం, రొంపేడు గ్రామాల్లోని పి.హెచ్.సి లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ జేవీఎల్. శిరీష ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా అక్కడి సిబ్బంది హాజరు పట్టిక ను పరిశీలించారు. ఈసందర్భంగా డిఎం.హెచ్.ఓ శిరీష మాట్లాడుతూ అన్ని ఆరోగ్య కార్యక్రమాలను 100శాతం ఖచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. వేసవి తీవ్రత దృశ్యా అన్ని పి.హెచ్.సి ఎండ దెబ్బ నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలని ,ఎండ దెబ్బ నివారణ, వైద్యం పై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అనంతరం ఇల్లందు లోని సి.హెచ్.సి నందు డాక్టర్ సుకృత .డి.డి.ఎం ఓ తో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా.బాలాజీ నాయక్, వైద్యాధికారి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తాసిల్దార్

పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బందికి, ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని పినపాక తాసిల్దార్ సూర్య నారాయణ సూచించారు. శుక్రవారం పినపాక మండల పరిధిలోని ఈ బయ్యారం, పోతురెడ్డిపల్లి, జానంపేట పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అక్కడ సౌకర్యాలను పరిశీలించి అనంతరం మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల వద్ద టాయిలెట్లు, విద్యుత్ సౌకర్యం తప్పనిసరిగా ఉండాలన్నారు. దివ్యాంగులకు ఇబ్బంది లేకుండా ర్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో ఓటు హక్కు ప్రాముఖ్యతపై అనేక అవగాహనకార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది, బిఎల్వోలు పాల్గొన్నారు.



# మతతత్వ బిజెపి పార్టీని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలి




**-షేక్ యాకుబు షావలి.**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మతతత్వ బిజెపి పార్టీని దాన్ని బలపరిచే పార్టీలను ఓడించేందుకు కార్మికులు వాడవాడనా ప్రతి ఓటర్కు చెప్పి మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఐఎఫ్టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి ,మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్నలు అన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ సంస్థ భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు ఆధ్వర్యంలో శుక్రవారం జిఎం ఆఫీస్ కన్వీనియన్స్ డ్రైవర్స్ రైస్ మిల్ హమాలీ వర్కర్స్ అడ్డాల వద్ద మేడేకు ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణలో వారు మాట్లాడుతూ చాయ్ వాల మోడీ ఈ దేశానికి ప్రధాని అయితే దేశం బాగుపడుతుందని ప్రజలు భావించారని తెలిపారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ ప్రజలకు అనేక హామీలను ఇచ్చి రెండు సార్లు అధికారంలోకి వచ్చాడని,నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భాజపా ప్రభుత్వం తెస్తానన్న నల్లధనం వెనక్కి తేలేదని, ప్రజల జీరో అకౌంట్‌లో రూ15 లక్షలు జమ చేస్తానన్న జమ చేయలేదని, నోట్లు రద్దు చేసి కార్మికులను ప్రజలను అనేక ఇబ్బందులు పెట్టారు తప్ప ప్రజలకు ఓరగబెట్టిందేమీ లేదని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని వాగ్దానం చేసిన ప్రధాని ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల్ని కార్పొరేట్ సంస్థలకి కట్ట పెడుతున్నారని అన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి నాయకుడైన నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని రానున్న పార్లమెంటు ఎన్నికలలో ఓడించి బుద్ధి చెప్పాలని ప్రజలకు వారు మరొకసారి విజ్ఞప్తి చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ వ్యతిరేక దినంగా 138వ మేడే ను ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, రమేష్, వి.రాజేష్,రవీందర్, వెంకన్న, నరేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై పాల్వంచ మండలంలో అవగాహన.




పాల్వంచ,సూర్య(మేజర్‌న్యూస్) - ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా కీలకమైనదని, ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా, మే 13న జరిగే పార్లమెంటు ఎలక్షన్స్ లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి సూచించారు. శుక్రవారం పాల్వంచ మండలంలోని నాగారం కాలనీ గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి, ఓటు హక్కు వినియోగంపై కూలీలతో అయన మాట్లాడడం జరిగింది. ఎండ తీవ్రత దృశ్య అందరూ ఉదయం 6 గంటలకే పనులకు హాజరుకావాలని, కొలతల ప్రకారం రూ 300 లు వచ్చే విధంగా పనులు చేసుకుని ఉపాధి హామీ ద్వారా ప్రతి కుటుంబం 100 రోజులు పని చేసి ఈ సంవత్సరం రూ 30 వేల ఆదాయం పొందాలని సూచించారు. అనంతరం పోలింగ్ స్టేషన్ నందు సౌకర్యాలు ర్యాంపు, బాత్రూం ఫెసిలిటీ, నీటి సౌకర్యం పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఓ పోరండ్ల రంగా, కార్యదర్శి సతీష్, క్షేత్ర సహాయకులు మాలోత్ శంకర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలి

**- మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి**



కొత్తగూడెం,అర్బన్,సూర్య(మేజర్ న్యూస్) - మున్సిపాలిటీపరిధిలోని 8,10, 11,12 వార్డ్ లలో మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి శుక్రవారం పర్యటించారు. ఈ క్రమంలో వార్డుల్లో నీటి సరఫరా, పారిశుధ్య పనులు పరిశీలించి, వార్డుల్లో సమస్యలను ప్రజలను కలిసి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నీటి సరఫరా, పారిశుధ్య పనులపై సంబంధిత సిబ్బందికి తగు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఈ , నీటిసరఫరా సిబ్బంది, జవాన్ లు పాల్గొన్నారు.



## నూతనముగా ప్రకాశం స్టేడియంలో ఓపెన్ జిమ్

**- ప్రారంభించిన జిఎం(పర్సనల్) కే.బసవయ్య**





కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో నూతనముగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కే.బసవయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సంధర్భముగా కే.బసవయ్య మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యం అని దానిని కాపాడుకోవటానికి ప్రతీ రోజు వ్యాయామం చేయటం ముఖ్యమన్నారు. ప్రకాశం స్టేడియంలో జాగింగ్ చేసేవారికి జిమ్ చేయటానికి వీలుగా సింగరేణి సంస్థ రూ.4.5 లక్షల వ్యయంతో ఈ ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేసుకున్నామని, దీనిని ప్రారంభించుకోవటం చాలా సంతోషముగా ఉందన్నారు. ఈ ఓపెన్‌జిమ్‌ను అందరూ సద్వినియోగపరచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం (పర్సనల్) కే.శ్రీనివాసరావు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణమూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) బ్రాంచ్ సెక్రటరీ పితాంబరం, కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎం.విజయ్ భాస్కర్ రెడ్డి, సీనియర్ పిఓ అండ్ స్పోర్ట్స్ మేనేజర్ జికే.కిరణ్ కుమార్, కార్పొరేట్ హనరరీ సెక్రటరీ టి.శ్రీనివాస రావు, స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎంసి.పోస్ నెట్, వెల్ఫేర్ పిఏ వరప్రసాద్, స్పోర్ట్స్ కొ ఆర్డినేటర్ ఏవి రమేష్, సేవా కొ ఆర్డినేటర్ షరీఫ్, ఇతరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీలలకు కనీస సౌకర్యాలు కల్పించాలి.



గుండాల, సూర్య(మేజర్‌న్యూస్) -ఉపాధిహామీ కూలీలలకు కనీససౌకర్యాలు కల్పించాలని అఖిల భారత రైతు, కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) గుండాల మండలకార్యదర్శి బచ్చల సారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గుండాల మండలం చెట్టుపల్లి గ్రామపంచాయతీలోని ఉపాధిహామీ కూలీలతో పని ప్రదేశంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టెంటు,మంచినీళ్లు, మెడికల్ సదుపాయం కల్పించాలని, పలుగులు, పారలు,తట్టలు ఇవ్వాలని, అలవెన్స్లను పునరుద్ధరించాలని, రోజుకు రూ 750ల కూలీ చెల్లించాలని, 200 రోజులు పని కల్పించాలని, ఎన్ఎంఎంఎస్‌ల నుండి ఏపీఓల వరకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల మల్లేష్,పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ఈర్ప రాజేష్, తప్పెట్ల రాములు, శీలం యాదయ్య, కస్నబోయిన లింగయ్య, గుమ్మడేల్లి వెంకన్న,ఈర్ప రాజేంద్రప్రసాద్, కల్తీ మల్లయ్య, డిల్లి రాంబాబు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ జోన్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని.

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - పట్టణపరిధిలోని బస్టాండ్ సెంటర్లో అభిస్ ఫోన్ జోన్ ప్రారంభించి షాప్ ను కొత్తగూడెం శాసనసభ్యు లు ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యజమానికి శుభాకాంక్షలు తెలియజేసి త్వరగా అభివృద్ధిలోకి రావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కూనంనేని తో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్‌పాషా, విశ్వనాథం,తదితరులు ఉన్నారు.



# నేను పక్కా లోకల్

-బైటివాళ్లతో మనకు ప్రయోజనం లేదు
-దొంగ మాటలకు, ప్రలోభాలకు లొంగవద్దు
-ధర్మాన్ని, అభివృద్ధిని పట్టించుకోని కాంగ్రెస్, బీఆర్ఎస్
-ములకలపల్లి ర్యాలీలో తాండ్ర వినోద్ రావు









**ములకలపల్లి,సూర్య(మేజర్ న్యూస్) -** తాను పక్కా లోకల్ అభ్యర్థినని, ఈ గడ్డ బిడ్డగా ఇక్కడి సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరిస్తానని ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు పేర్కొన్నారు. శుక్రవారం తన స్వగ్రామమైన తిమ్మంపేట గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన వినోద్ రావుకు ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ములకలపల్లిలో జరిగిన రోడ్ షో లో అయన మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి ఈ భూమి పుత్రుడిగా తాను అహర్నిశలు పాటుపడతానని హామీ ఇచ్చారు. "ఈ గడ్డ బిడ్డగా మీ అభివృద్ధికి నాది భరోసా. మీరు జై శ్రీరామ్ అని గట్టిగా నినాదాలు చేస్తే తిమ్మంపేట లో ఉన్న మా ఇంట్లో వాళ్లకు కూడా వినిపిస్తుంది. ఈ ప్రాంతం వాడినైన నాకు ఇక్కడి సమస్యలు తెలుసు. మీరు దీవించి ఢిల్లీ పంపిస్తే మన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని " చెప్పారు. నికార్సైన కాంగ్రెస్ నాయకుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి ని కాదని, స్థానికేతరుడైన వ్యక్తికి కాంగ్రెస్ అధిష్ఠానం టికెట్ ఎలా ఇస్తుందని రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న నేపథ్యంలో తన సొంత మండలంలో తాండ్ర వినోద్ రావు చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. "నేను పక్కా లోకల్. బైటి నుంచి వచ్చిన వాళ్ళం కాదు. మనం మన సమస్యలు మనం పరిష్కరించుకుందాం," అని అయన అన్నారు. అదే సమయంలో, ఎవరెన్ని ప్రలోభాలు పెట్టినా లొంగవద్దని ఓటర్లను అభ్యర్థించారు. ప్రధానమంత్రి మోడీ సమర్ధ పాలనలో దేశం ప్రగతి పథంలో దూసుకుపోతుంటే తెలంగాణా ఏర్పడిన తర్వాత ఒక్క మంచి విద్యా కేంద్రంగానీ, ఆసుపత్రిగానీ, పరిశ్రమ గానీ ఈ ప్రాంతానికి రాలేదని వినోద్ రావు ఆవేదన వెలిబుచ్చారు. తనకు ఒక అవకాశం కల్పిస్తే ములకలపల్లి ని దేశంలో ఉత్తమమైన మండలంగా, ఖమ్మం నియోజకవర్గాన్ని అగ్రగామిగా మారుస్తానని అయన అన్నారు. దక్షిణ అయోధ్యగా పేరున్న భద్రాచలం అభివృద్ధి బీఆర్ఎస్, కాంగ్రెస్ లకు పట్టలేదని వినోద్ రావు విమర్శించారు. "దేవుడ్ని, ధర్మాన్ని, అభివృద్ధిని ఆ పార్టీలు పట్టించుకోవడం లేదన్నారు. ఆరొందల సంవత్సరాల కల అయిన అయోధ్యలో బాల రాముడి ప్రతిష్ఠ జరుగుతుంటే కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ పార్టీలు ఆ కార్యక్రమానికి దూరంగా ఉన్నాయన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ, మోడీ ని ఖమ్మం జిల్లాకు తీసుకురాబోతున్నట్లు చెప్పారు. ఈ రోడ్ షో లో బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్షుడు రంగా కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, నియోజకవర్గ కన్వీనర్ దుర్గా శ్రీనివాస్, పార్లమెంటు కన్వీనర్ నంబూరు రామలింగేశ్వరరావు, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మద్దాల దేవి, ములకలపల్లి మండల ఇన్చార్జ్ వాసం పోలయ్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ముసలయ్య, మండల అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వెంకట అప్పారావు, ప్రధాన కార్యదర్శులు సీతారాములు, శంకర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కుటుంబ పాలనపై బీజేపీ విసుర్లు

-ఖమ్మంలో కూడా కుటుంబ పాలనకు తెరలేపిన కాంగ్రెస్
-భార్యా, తమ్ముడు, కొడుకు దగ్గరి నుంచి వియ్యంకుడి దగ్గర ఆగింది
-మన సమస్యలు నాన్ లోకల్ వారికీ ఏమి తెలుస్తుంది?
-మాయా మాటలకు మోస పోకండి.. ఓటర్లకు హితవు
- ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు







చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) - ఢిల్లీలో తల్లీ, కొడుకు, కూతురు మాదిరిగానే ఖమ్మం కాంగ్రెస్ లో కుటుంబ పాలన నడుస్తోందని ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. శుక్రవారం సాయంత్రం కొత్తగూడెంలోని లక్ష్మీదేవిపల్లిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో అయన మాట్లాడారు."యథా రాజా తథా ప్రజా అన్నట్లు ఉంది కాంగ్రెస్ వ్యవహారమన్నారు. ఢిల్లీ లోగానే రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి తన భార్య కోసం, ఒక మంత్రి తన తమ్ముడి కోసం, మరో మంత్రి తన కొడుకు టికెట్ కోసం పోరాడారన్నారు. చివరకు అది ఒక మంత్రి వియ్యంకుడి దగ్గర ఆగిందన్నారు. మన అభివృద్ధి మన చేతుల్లో ఉండాలా? బైటి నుంచి వచ్చిన వ్యక్తి చేతిలో పెట్టాలా? ఇది లోకల్ కు నాన్ లోకల్ కు జరిగే యుద్ధమా?," అని అన్నారు. తాను ఈ ప్రాంతంలో పుట్టి, పెరిగి, చదివిన వ్యక్తినని, ఇక్కడే తన పొలాలు, స్నేహితులు ఉన్నారని ఆయన తెలిపారు. "మన సమస్యలు మనకు తెలుస్తాయా? ఎక్కడి నుంచో వచ్చిన వారికి తెలుస్తాయా అని అన్నారు. మన సమస్యలు మనమే పరిష్కరించుకోవాలని బయటివారు మన సమస్యలు పరిష్కరించలేరన్నారు. తనకు ఓటువేస్తే నరేంద్ర మోడీ కి ఓటు వేసినట్లే అన్నారు. దేశంలో అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి జరుగుతుంటే, మన ఖమ్మం ఏమి పాపం చేసిందని అయన ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు ఓట్ల కోసం రూ 2 లక్షల రుణమాఫీ, 4 వేల పెన్షన్ పెంపు లాంటి మాయమాటలు చెప్పి, ఓట్లు వేయించుకున్న తర్వాత మాట మారుస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ హామీలపై ప్రజలకు పూర్తిగా నమ్మకం పోయిందని అన్నారు. మన ప్రాంతానికి కొత్త ఆసుపత్రులు, విద్యా సంస్థలు, కొత్త పరిశ్రమలు వచ్చి యువతకు ఉద్యోగాలు రావాలంటే బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఒక్కసారి తనకు అవకాశం ఇస్తే ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలతో అన్ని వర్గాల ప్రయోజనం జరిగిందని బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్షుడు రంగా కిరణ్ అన్నారు. ఈ రోడ్ షో లో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీనివాస్, ఖమ్మం నియోజకవర్గ ఇంచార్జ్ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, పార్లమెంటు కన్వీనర్ నంబూరు రామలింగేశ్వరరావు, సీనియర్ నాయకుడు జీవీకే మనోహర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రఘురామిరెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి.

మంత్రులు.. పొంగులేటి, తుమ్మల.. పిలుపు.





దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి గెలుపు దిశగా మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు కష్టించి పనిచేయాలని గృహ నిర్మాణ, రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ, పట్టుపరిశ్రమల శాఖమాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు మండల పరిధిలోని వడ్లగూడెం గ్రామ రహదారిలో ఉన్న గట్టు మల్లేశ్వర స్వామి ఆలయం వద్ద జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రులు పొంగిలేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కార్యకర్తల ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలకు సమయం తక్కువ ఉన్నప్పటికీ అశ్వరావుపేట నియోజకవర్గ కార్యకర్తలు నాయకులు బాధ్యతగా పనిచేసే అధిష్టానం సూచించిన అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ పార్లమెంట్ లో ఈ ప్రాంత సమస్యల వానిని వినిపించడానికి మన ప్రాంతం నుంచి ఎంపీ తప్పకుండా పార్లమెంట్ లో ఉండాలని ఈ ప్రాంతం నుంచి పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురామిరెడ్డి తప్పకుండా ఉండాలని ఆయన అన్నారు. ఈ దిశలోనే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఓర్వలేక మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దిగజారుడు మాటలను మాట్లాడుతున్నారని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వందరోజులు గడిచిందని దీనికే ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేదని మొత్తుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అధికారం కోల్పోవడంతో కెసిఆర్ చౌకబారు మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో రఘురామిరెడ్డి ని గెలిపిస్తే అందరం ప్రజలకు పాలేరు లు లా పనిచేస్తామని, తెలిపారు ఈ ప్రాంతాన్ని అన్నో విధాలుగా అభివృద్ధి చేసానని నేను చెప్పిన మాట ఎప్పుడు తప్పలేదని ఈ ప్రాంతంలో పామాయిల్ పంటను అభివృద్ధి చేసి పామాయిల్ రైతుల కుటుంబాలలో సంతోషాన్ని చేసానని అన్నారు. ప్రభుత్వంలో కొన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ముక్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని గ్యారంటీలను కొనసాగించే దిశలో క్యాబినెట్ పనిచేస్తుందని అన్నారు కార్యకర్తలు అందరూ 15 రోజుల కష్టపడి పని చేస్తే మన పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుకోవచ్చునని గెలవడమే కాకుండా భారీ మెజారిటీతో పార్లమెంటుకు రఘురామిరెడ్డిని పంపాలని అన్నారు అనంతరం పార్లమెంట్ అభ్యర్థి రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఇక్కడి కార్యకర్తలు నాయకులు అందరూ సహకరిస్తేనే గాని తన గెలుపు సాధ్యం కాదని మీరందరూ కష్టపడితేనే నేను గెలుస్తానని గెలిస్తే ప్రాణం ఉన్నంతవరకు ఖమ్మం ప్రజలకు సేవ చేసుకొని రుణం తీర్చుకుంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో సభ్యుడు మువ్వా విజయబాబు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మద్దిశెట్టి సత్య ప్రసాద్, ఎంపీపీ సోయం ప్రసాద్, సిపిఐ పార్టీ నియోజకవర్గ నాయకులు ఎస్ డి సలీం, ఏఐటీ యు సి జిల్లా నాయకులు నారాటి ప్రసాద్, టిడిపి మండల అధ్యక్షుడు ఎండి వలీ పాషా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఏసుమణి, సొసైటీ అధ్యక్షుడు ఎల్లిన రాఘవరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి సత్యనారాయణ, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఐదు మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావు గంగాధర్ రావు, రావు పండు, పగడాల రాంబాబు, అత్తులూరి వెంకట రామారావు, చిన్నంశెట్టి యుగంధర్, శ్రీరాములు ప్రసాద్, పర్వతనేని ప్రసాద్, ఎర్ర గొర్ల రాధాకృష్ణ,జూపల్లి రమేష్, మైనార్టీ నాయకులు షేక్ సైదా, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, కందుల వెంకటేశ్వరరావు, కోటగిరి సత్యంబాబు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరానికి సహకరించగలరు ... ఏ ఈ శరత్

సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్

సత్తుపల్లి 33/11కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని సత్తుపల్లి టౌన్ 2 ఫీడర్ లో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు నిమిత్తం కల్పతరువు రోడ్, మహాత్మ గాంధీ రోడ్ నందు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని ఏ ఈ శరత్ బాబు కోరారు.

## ఓటర్ స్లిప్‌ల పంపిణీ



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా తిరుమలాయపాలెం మండల పరిధిలో నిమేజర్ గ్రామపంచాయతీ ఎర్రగడ్డ కొక్కిరేణి తిమ్మక్కపేట గ్రామంలో బి ఎల్ వో లు ఇంటింటికి తిరిగి వాటర్ స్లిప్‌ల పంపిణీ చేయడం జరిగింది. పార్లమెంట్ ఎన్నికలలో అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా వారి పోలింగ్ కేంద్రం, బూత్‌ల వివరాలతో కూడిన ఓటర్ స్లిప్‌లను ఎన్నికల అధికారులు శు క్రవారం పంపిణీ చేశారు. . మే 13 న ఖమ్మం జిల్లాలోని పార్లమెంటు స్థానానికి ఎన్నికలు జరగనుండగా ఓటు హక్కు పై అవగాహన కల్పించారు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఓటు హక్కు వజ్రాయుధమని ఓటు హక్కు పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు ప్రతి ఒక్కరూ విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పిస్తూ ఓటర్ స్లిప్ ల ను పంపిణీ చేశారు

## క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం

### - చేసిన కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)






నగరంలోని అల్లె సాయికిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి టీబీపీఎల్ క్రికెట్ టోర్నీ విజేతలకు కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను ఓ మంచి క్రికెటర్ నేనని, కాలేజ్ సమయంలో బాగా ఆడేవాడినని, హెచ్ సీ ఏ లో ప్యాటరన్ గా చేశానని గుర్తుచేశారు . 36 టీములతో ఆడించడం పట్ల నిర్వాహకులను అభినందించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ , నగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్ , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య , మాజీ కార్పొరేటర్ నాగండ్ల దీపక్ చౌదరి , నాయకులు యడ్లపల్లి సంతోష్ , బోజెడ్ల సత్యనారాయణ , లక్ష్మీ , కొప్పుల చంద్రశేఖర రావు , కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్ , మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కంకిపాటి శ్రీనివాసరావు , సయ్యద్ హుస్సేన్ , ఉపేందర్, నవీన్ , లక్ష్మణ్ , జహీర్ , ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు .

## వడదెబ్బ నుంచి ప్రజలను కాపాడాలి సిపిఐ:

సూర్య మేజర్ న్యూస్ :-



పెరుగుతున్న ఉష్ణోగ్రతా ను దృష్టిలో ఉంచుకొని ప్రజలను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని తక్షణమే వడదెబ్బ నుంచి ప్రజలను రక్షించాలని ప్రతిరోజు మంచినీటి ని సరఫరా చెయ్యా లని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం డిమాండ్ చేశారు .43వ డివిజన్ లో స్థానిక రేవతి సెంటర్ ప్రాంతం లో జరిగిన ఎండీ రెహమాన్ అధ్యక్షన జరిగింది. సలాం అక్కడి ప్రజ లను ఉద్దేశించి మాట్లాడుతూ చిరు వ్యాపారస్తులు ప్రధాన కూడలల్లో వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నారు. కార్మికులు, హమాలీలు, ఆటోడ్రైవర్లు ఉండే ప్రాంతాల్లో ప్రభుత్వం బాధ్యతగా మజ్జిగ, మంచినీటి కేంద్రంను ors 'కంద్రం ను ఏర్పాటు చెయ్యాలని ఖమ్మం లో హాస్పిటల్ ఉన్న ప్రాంతాల్లో ప్రజలు రక్షణకు చెర్యలు తీసుకోవాలని సలాం డిమాండ్ చేసారు. కేవలం అధికారులు ప్రభుత్వం జాగ్రత్త అని చేతులు దులుపుకుంటున్నాయి. అందుకే ప్రైవేట్ అని సంస్థలు కూడా ప్రజలు రక్షించే పనులు చేపట్టాలని సలాం విజ్ఞప్తి చేసారు. అదే విధంగా భూగర్భజలాలు ఎండిపోయి బావుల్లో, బోర్లలో నీళ్లు అడుగుకు ఇంకిపోయాయని (ఎండి పోయినాయని )నీళ్లు సరిపోవడం లేదని ఏటిలో (storage tank )ప్రాంతాల్లో కొంత మంది ఈత కొడుతున్నారు. దాన్ని నిషేధించి స్వచ్ఛమైన నీటిని అందించే విధంగా చెర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబాశివరెడ్డి, జ్వాలా నర్సింహారావు, sk చానా, డి శేఖర్ నాయక్, కె పిచ్చయ్య, పాండు, అల్లుడు. దుర్గా, పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### -పంచాయతీ కార్యదర్శి బోళ్ల వీరబాబు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోనాయిగూడెం పంచాయతీ కార్యదర్శి బోళ్ల వీరబాబు సూచించారు.మండలం లోని కోనాయిగూడెం లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. కూలీల మస్టర్ల ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వేసవి తీవ్రత పెరుగుతున్నందున్న కూలీలు ఉదయం 6 గంటలకే పని వద్దకు చేరుకోవాలని సూచించారు.వడదెబ్బ కు గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఓఆర్ఎస్ ప్యాకెట్ల ను ముందస్తుగా కూలీలు వద్ద ఉంచుకోవాలని అన్నారు. కూలీలు సంఖ్య మరింత పెరిగేలా మేట్లు చూడాలని అన్నారు.పని అడిగిన ప్రతీ ఒక్కరికి కల్పించే విధంగా కార్యచరణ ను రూపొందించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ,గ్రామ సమాఖ్య. అధ్యకురాలు కుమ్మరి నాగమణి పంచాయతీ ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు తిగుళ్ల భాస్కర్,సహాయకులు వడ్లమూడి శ్రీనివాసరావు,మెట్లు లు, కర్ల బాల స్వామి తిరపయ్య, బీ.మాధవి,వెంకటరమణ బిందె వీరబాబు,ఉల్లోజి రమా,పుల్లయ్య,నారాయణ,దేవకరణ,పద్మ,సుశీల,ఉపేంద్ర పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం

### -రఘురామరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ దండోరా వేసిన కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)



ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి రామా సహాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ దండోరా డప్పును బహుకరించి అభ్యర్థితో శంఖారావాన్ని కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షులు ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురామరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం నగరంలో గౌరవనీయులు పొంగిలేటి శ్రీనివాస రెడ్డి రాష్ట్ర రెవెన్యూ శాఖ నివాసంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు మాదిగ జాతీయ అధ్యక్షులు వేముల బలరాం మాదిగ రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ ఆదేశాలనుసారం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి రెవిన్యూ శాఖ మాత్యులు మాదిగ కులాలకు కాంగ్రెస్ పార్టీ తగిన ప్రాధాన్యత కల్పిస్తు రాష్ట్రంలో మాదిగలకు కార్పోరేషన్ ఏర్పాటు చేయటం హర్షించదగ్గవిషయం అలాగే తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తానని గద్దెనెక్కిన బిజెపి పార్టీ మాదిగ మాదిగ ఉప కులాలను విస్మరించి ఎన్నికల పబ్బంగు కట్టుకోవడం కోసం మళ్లీ వర్గీకరణ అంశాన్ని తీసుకొచ్చి మాదిగల మోసం చేస్తున్నా మోడీని ఓడించి గద్దె దింపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పడిశాల వెంకన్న మాదిగ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుప్పల్లి శ్రీనివాస్ మాదిగ ఖమ్మం జిల్లా అధ్యక్షులు సకుర్తి కోటేశ్వరరావు మాదిగ ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి దేవరకొండ కిరణ్ మాదిగ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దుప్పటి ప్రకాష్ బాబు మాదిగ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతిని కనకపుడి వీరస్వామి మాదిగ జిల్లా ప్రచార కార్యదర్శి భరత్ మాదిగ ఖమ్మం నియోజకవర్గం ఇంచార్జి బొడ్డు వెంకయ్య బాబు మాదిగ మదిర నియోజకవర్గ ఇన్చార్జి తడికమల్ల కాటమయ్య మాదిగ వైరా నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు గురవయ్య మాదిగపాలేరు నియోజకవర్గ ఇన్చార్జి కొండ వెంకన్న మాదిగ పాలేరు నియోజకవర్గ నాయకులు కొన్ని వెంకట్ నారాయణ మాదిగ పాలేరు నియోజకవర్గ నాయకులు కుక్కల కృష్ణ మాదిగ ఖమ్మం నగర కన్వీనర్ చెరుకుపల్లి చిన్న భద్రయ్య మాదిగ కూసుమంచి మండల అధ్యక్షులు జంగం వెంకయ్య మాదిగ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు రాజు మాదిగ కొమ్ము రాజేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# మొక్కజొన్న పంట దగ్ధం





ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:- ముదిగొండ మండల పరిధిలోని పమ్మి గ్రామంలో మొక్క జొన్న పంట సాగు చేస్తున్న ఏలూరి సత్య నారాయణ శుక్రవారం కూలోల్లు తో మొక్కజొన్న విరుస్తున్న సమయంలో కరెంట్ తీగలు అల్లుకొని షార్ట్ సర్క్యూట్‌తో అయి మంటలు చెలరేగాయి. దీంతో పంట అరెకరం మొక్కజొన్న కాలిపోయింది. ఒక్కసారిగా పంటకు నిప్పంటుకుని మంటలు వ్యాప్తి చెంది కాలిపోయింది. ఎండకు పైరు బాగా ఎండి ఉండటంతో, వేడిగాలులు వీస్తుండటంతో పూర్తిగా దగ్ధమైంది. రైతు కన్నీరు మున్నేరు అయ్యారు.వీటి విలువ సుమారు రూ. 50,000 రూపాయలు ఉంటుందని బాధితుడు రోదిస్తూ తెలిపాడు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.

# మోడల్ స్కూల్ ప్రవేశపరీక్షాకీ విడుదల ..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 26) తెలంగాణ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు జరిగిన ప్రవేశ పరీక్షాల కీ శుక్రవారం విడుదల చేసినట్లు కారేపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్తర్ తెలిపారు. మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు ఈనెల 7వ తేదిన ప్రవేశ పరీక్ష నిర్వహించటం జరిగిందని దానికి సంబంధించి పరీక్షా జవాబు లను తెలంగాణ ఎంఎస్.సీజీజీ.జీవోవీ.ఇన్ సైట్‌లో ఉంచారన్నారు. అసక్తి గల వారు జవాబులను సరిచూచుకోవచ్చున్నారు.

# నూతన దంపతులను అశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే..




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 26 )మండలం భాగ్యనగర్‌తండాలో శుక్రవారం జరిగిన ఇన్‌కంట్యాక్స్ కమీషనర్ జీవన్‌లాల్ అనుచరుడు భూక్యా రాంకిషోర్‌అనూష ల వివాహ వేడుకలో వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ పాల్గన్నారు. నూతన దంపతులకు మాజీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు ఈకార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, మండల పరిషత్ కోఆప్షన్ ఎండీ.హనీఫ్, సుడా డైరక్టర్ బండారు కృష్ణ, మాజీ సర్పంచ్‌లు ఇస్లావత్ బన్సీలాల్, ఇస్లావత్ సుజాత, బీఆర్ఎస్ నాయకులు అజ్మీర వీరన్న, జూపల్లి రాము, ఆదెర్ల రామారావు, కరణ్‌సింగ్, కోటీ, హారు తదితరులు పాల్గన్నారు.

# బోన్ మ్యారో సర్జరితో తలసేమియాకు చెక్

## - జిల్లాలో 8 మంది చిన్నారులకు చికిత్స విజయవంతం

## - ప్రముఖ వైద్యులు ఎం.విజయ్, డి.నారాయణమూర్తి



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):** తలసేమియా వ్యాదితో బాధపడుతున్న చిన్నారులకు బోన్ మ్యారో సర్జరీతో ఉపసమనం కల్పించవచ్చని ప్రముఖ వైద్యులు ఎం.విజయ్, డి.నారాయణమూర్తి అన్నారు. తలసేమియాతో బాధపడుతున్న మహబూబాబాద్ జిల్లా నరసన్నపేటకు చెందిన జి.వీక్షిత్ (హెచ్‌ఎల్‌ఏ హాఫ్ మ్యాచ్), ఖమ్మంకు చెందిన జె.ఝాన్సీ(హెచ్‌ఎల్‌ఏ ఫుల్ మ్యాచ్) చిన్నారులకు బోన్‌మ్యారో చికిత్స విజయంతం అయి ఖమ్మంకు తిరిగి రాగా.. వారికి సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ బాధ్యులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైద్యులు చిన్నారులకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వైద్యులు మాట్లాడుతూ హెచ్‌ఎల్‌ఏ ఫుల్ మ్యాచ్‌తో పాటు హాఫ్ మ్యాచ్‌తో కూడా సర్జరీలు విజయవంతం కావడం చిన్నారుల అధృష్టం అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ చిన్నారులను తలసేమియా ఫ్రీగా మార్చడానికి చేస్తున్న కృషిని అభినందించారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ బాధ్యులు రవిచందర్ మాట్లాడుతూ బెంగుళూర్ సంకల్ప్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో తమ సంస్థ చిన్నారులకు బోన్ మ్యారో చికిత్స చేయిస్తుందని, ఇప్పటి వరకు 8 మంది చిన్నారులు తలసేమియా ఫ్రీగా మారారని అన్నారు. తలసేమియా రహిత సమాజం కోసం తమ సంస్థ చేస్తున్న కృషితో అడుగులు పడుతున్నాయని, వ్యాది నిర్మూలనకు మరింత ఉత్సాహంగా పని చేస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో తలసేమియాతో చిన్నారని జన్మించవద్దనేదే తమ లక్ష్యం అని, అందుకోసం వ్యాదిపై విస్తృత ప్రచారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, పి.ఉదయ్‌భాస్కర్, పి.అనిత, ఎన్.ఉపేందర్, తలసేమియా చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అక్షర జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాటల ఆవిష్కరణ

## -అంబేద్కర్ ఆశయాలను ముందుకు కొనసాగించేందుకు ప్రయత్నిస్తా

## -రచయిత,స్వర కల్పన గాయకుడు పెద్దపాక విజయ్ కుమార్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధిలోని బైరవనపల్లి గ్రామంలో అంబేద్కర్ పాటల రచయిత,స్వర కల్పన గాయకుడు పెద్దపాక విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అక్షర జ్యోతి అంబేద్కర్ వీడియో,ఆడియో పాటల సిడిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నూక చిన్న నవ్య,అంబేద్కర్ ఐడియాలజిస్ట్ పెదపాక వెంకటేశ్వర్ రావు,మాతంగి రాజా,కంచర్ల వెంకన్న, పెద్దపాక అర్జున్ రావు,వార్డ్ మెంబర్ పెద్దపాక రాము, గోపి ఉపేందర్,చేగువేరా అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు చంటి, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు ముప్పిడి రమేష్,పెద్దపాక సైదులు, పోలంపల్లి వెంకన్న,వేనేపల్లి బాబు,గిడుగు చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# పేరుపల్లిలో ఘనంగా గురమ్మతల్లి కళ్యాణోత్సవం పూలకప్పెర సందడి..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 26)మండలం పేరుపల్లిలో మూడు రోజులుగా సాగుతున్న శ్రీ గురమ్మ తల్లి జాతరలో ముఖ్యఘట్టమైన గురువమ్మతల్లి సర్విరెడ్డిల కళ్యాణ వేడుక గురువారం రాత్రి ఘనంగా జరిగింది. ఈవేడుకకు పెద్ద ఎత్తున జనం హాజరైనారు. గురమ్మతల్లిసర్విరెడ్డిల కళ్యాణోత్సవం అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఊరేగింపు జరిగింది. మహిళలు, యువకులు నృత్యాలు, కోలాటం వేస్తూ ఊరేగింపు జరిపారు. జాతరలో భాగంగా మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని జరిపారు. జాతరలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఏర్పాట్లు చేశారు. ఈకార్యక్రమంలో వైస్‌ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఆలయం చైర్మన్ పుట్టా నాగేశ్వరరావు, సోసైటీ డైరక్టర్ మధ్యాహ్నపు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అజ్మీర నాగేశ్వరావు, గ్రామపెద్దలు బుడిగ సత్యనారాయణ, బానోత్ వీరభద్రం, కంచర్ల శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.ఆడవేషధారణలో మగవారుపేరుపల్లిలో జరుగుతున్న శ్రీగురవమ్మ తల్లి జాతర నాల్గోవ రోజు శుక్రవారం పూలకప్పెర కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణోత్సవం అనంతరం జరిగే ఈ పూలకప్పెరలో భాగంగా మగవారు ఆడవేషధారణలో ఇంటింటి ఊరేగింపుగా వెల్లి పుసుపు, కుంకుమ్మ, పూలను సేకరించి వాటితో అమ్మవారికి పూజలు నిర్వహించారు. గురవమ్మ తల్లి చరిత్ర సంబంధించి పాటలు పాడుతూ పూజలు చేస్తారు. జాతర రాత్రి సమయంలో పేరుపల్లికి వందలాది మంది వస్తూ అమ్మవారిని దర్శనం చేసుకుంటున్నారు. జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన దుకాణాలు, వినోద కార్యక్రమాల వద్ద యువకులు ఉత్సహంగా గడిపారు.

# సింగరేణి ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం

**– ప్రారంభించిన ఏరియా ఇన్చార్జి జిఎం బి.రవీందర్**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి వ్యాప్తముగా 11 ఏరియాలలో ప్రతీఏడాది నిర్వహించే సమ్మర్ క్యాంప్ లలో భాగముగా ఈ ఏడాది కూడా సింగరేణి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరంకు గాను 18 సంవత్సరాల లోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు (బాలబాలికలకు), కొత్తగూడెం పరిసర ప్రాంతాల పిల్లలకు ఈ నెల 26 వ తారీఖు నుండి 20.05.2024 వరకు అనుబవజ్ఞులైన శిక్షకులచే సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహణలో భాగంగా శుక్రవారం కొత్తగూడెం ఏరియా ఇన్చార్జి జనరల్ మేనేజర్ బి.రవీందర్ ముఖ్యఅతిథిగా శిక్షణ శిబిరాన్నికి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి సెలవులలో సింగరేణి ఉద్యోగస్తుల 18 సంవత్సరాలలోపు బాలబాలికలకు సింగరేణి సంస్థ ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి చిన్నారులకు క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి, ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి అందువల్ల పిల్లలలో క్రీడా స్ఫూర్తితో పాటు వ్యక్తిగత వికాసాన్ని కూడా ఉపయోగకరంగా ఉంటుందని అందువలన ఈ శిక్షణ శిబిరానికి క్రమశిక్షణతో, నిబద్ధతతో శిక్షణ సమయాలలో హాజరై పిల్లలందరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.





అనంతరం క్రీడలకు శిక్షణ ఇచ్చే కోచ్ లతో పరిచయ కార్యక్రమం నిర్వహించి అనంతరం వాలీబాల్ క్రీడను పిల్లలతో ఆడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు జిఎం జీవీ కోటిరెడ్డి, పర్సనల్ మేనేజర్ బి.శివకేశవరావు, హానర్బుల్ సెక్రెటరీ డివై. పిఎం. ఎం శ్రావణ్ కుమార్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఏఐటియుసి వైస్ ప్రెసిడెంట్ కె.రాములు, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సిహెచ్ సాగర్, కే.శ్రీనివాసరెడ్డి, క్రీడలకు శిక్షణ ఇచ్చు శిక్షకులు, క్రీడలను నేర్చుకొనుటకు వచ్చిన పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కొత్తగూడెం మున్సిపాలిటీలో నిర్లక్ష్యానికి గురవుతున్న 11వ వార్డు

**– కనీస మౌలిక సదుపాయాల కల్పనలో వెనకడుగు**

**– రామవరం ప్రాంతంలోని వార్డులపై ప్రత్యేక దృష్టి సారించాలని వినతి**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం మున్సిపాలిటీ 11వ వార్డు వనందాసు గడ్డ, చిట్టిరామవరం తండాలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ.. స్థానిక ప్రజలు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ కు వినతి పత్రం (కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో) సమర్పించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రజలు మాట్లాడుతూ.. వార్డులో నేటికీ సీసీ రోడ్లు, డ్రైనేజీ వీధి దీపాలు లేని వీధులు చాలా ఉన్నాయన్నారు. వెంటనే కొత్తగూడెం మున్సిపల్ అధికారులు స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరారు. స్పందించిన అధికారులు.. సోమవారం 11వ వార్డును సందర్శించి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పూర్ణచందర్, రాజ్ కుమార్, శ్రీనివాస్, కోరి శ్రీనివాస్, విజయ్ కాంత్, శ్రీకాంత్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పంజాబ్‌గడ్డలోని వాటర్‌ట్యాంక్ మరమత్తులు చేపట్టిన సింగరేణి

**– కృతజ్ఞతలు తెలిపిన 8వ వార్డు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య**

కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం మున్సిపాలిటీ పంజాబ్‌గడ్డలో ఉన్న సింగరేణి వాటర్ ట్యాంకు ఉన్న తుప్పు పట్టిన పైపులను తొలగించడం కోసం శుక్రవారం వర్కర్లు ఏర్పాటు చేసినందుకు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య సింగరేణి యాజమాన్యం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ యాజమాన్యం వారు నిర్మించిన వాటర్ ట్యాంక్ పైపులు తుప్పుపట్టి వాటర్ లీకేజ్ అయ్యి సకాలంలో ట్యాంకు నిండనందున సింగరేణి యాజమాన్యం వారికి అనేక సందర్భాలు విజ్ఞప్తులు చేయడం జరిగింది. దీనిలో భాగంగా సింగరేణి యాజమాన్య వారు 40 సంవత్సరాల క్రితం సింగరేణి కార్మికులకు క్వార్టర్లకు పైపుల ద్వారా వాటర్ కనెక్షన్లు ఏర్పాటు చేసిన పైపులు ఉప్పు పట్టిన పైపులను తొలగించి కొత్త పైపులు ఏర్పాటు చేయాలని. సింగరేణి యాజమాన్యం విజ్ఞప్తి చేశారు లీకేజీలని తొలగించి వాటి ప్లేసులో కొత్త పైపులు వేసి సింగరేణి కార్మికులకు మంచినీళ్లు అందించాలని కార్మిక వర్గం తరపున వార్డు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య సింగరేణి యాజమాన్యం వారికి విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించినందుకు బిల్డింగ్ ఆఫీస్ సూపర్వైజర్‌కి, డివైజయంకి పంజాబ్ గడ్డ ప్రజలు కృతజ్ఞతలు తెలియచేశారు.



# పదవీ విరమణ పొందే ఉద్యోగుల క్లెయిమ్స్ సి-కేర్ పోర్టల్ ద్వారా సెటిల్

కొత్తగూడెంసింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) కోల్ ఇండియా అనుబంధ అన్ని బొగ్గు సంస్థల డైరక్టర్స్ (పర్సనల్స్) తో మినిస్ట్రీ ఆఫ్ కోల్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా , రీజనల్ కమిషనర్, సిఎంపిఎఫ్ఓ వారు బొగ్గు గని కార్మికుల సిఎంపిఎఫ్, కాంట్రాక్ట్ కార్మికుల సిఎంపిఎఫ్, 2024-25 ఆర్థిక సంవత్సరం లో కార్పొరేట్ సామాజిక భాధ్యత (సిఎస్ఆర్) నిధుల వినియోగం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సింగరేణి భవన్ నుండి డైరక్టర్ (పా) ఎన్‌వికే శ్రీనివాస్, సింగరేణి ప్రధాన కార్యాలయము నుండి జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ,ఆర్‌సి కే.బసవయ్య, జిఎం(పర్సనల్) ఈఈ, సిఎస్ఆర్ కవితా నాయుడు లు హాజరైనారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డైరక్టర్ (పా)ఎన్‌వికే శ్రీనివాస్ సింగరేణి సంస్థ లో 2024 ఫిబ్రవరి 1 తేదీ నుండి పదవీ విరమణ పొందే ఉద్యోగుల సిఎంపిఎఫ్, పెన్షన్ క్లెయిమ్ లను సి-డాక్ సంస్థ, బెంగుళూరు వారి ద్వారా అభివృద్ధి చేసిన సి-కేర్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా సెటిల్ చేస్తున్నామని తెలిపారు. అదే విధముగా సింగరేణి సంస్థ ప్రతీ సంవత్సరం కార్పొరేట్ సామాజిక భాధ్యత (సిఎస్ఆర్) కింద ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి ప్రాజెక్టు ప్రభావిత గ్రామాలలో , పరిసర ప్రాంతాలలో మౌలిక సాధుపాయల అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని, నిరుద్యోగుల కొరకు స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేసి వారికి డ్రోన్ టెక్నీషియన్, సోలార్ టెక్నీషియన్, సెల్ టెక్నీషియన్, టూ వీలర్ మెకానిక్, ఆర్క్ గ్యాస్ వెల్డింగ్, కంప్యూటర్ డిటిపి, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ కోర్సులలో శిక్షణ ఇస్తున్నాం అని వివరించారు. ఈ 2024-25 ఆర్థిక సంవత్సరం లో కూడా ప్రత్యేక బడ్జెట్ కేటాయించటం జరిగినది అని తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏజిఎం(పర్సనల్)కే.శ్రీనివాస రావు, ఎస్ఓ టు జిఎం పా వరప్రసాద్, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, డివై.పిఎం గట్టు స్వామి లు పాల్గొన్నారు.



# బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం విస్తృత ప్రచారం

కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- మున్సిపాలిటీ పరిధిలోని 146 వ బూత్ అధ్యక్షుడు దామర లెనిన్ ఆధ్వర్యంలో ఖమ్మం పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గెలుపు కోసం శుక్రవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు గొడుగు శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశం సురక్షితంగా ఉండాలంటే మోడీ గెలవాలని దానిలో భాగంగా ఖమ్మం పార్లమెంటు స్థానాన్ని భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేయడం జరిగిందన్నారు. ఈ ప్రచారంలో జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు వంశీ, పట్టణ ఉపాధ్యక్షుడు యశ్వంత్, కోశాధికారి లలిత్,పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు గూడ విజయ, పట్టణ కార్యవర్గ సభ్యురాలు అనూష,పార్టీ సీనియర్ నాయకులు గులాపురం సత్యనారాయణ, కనుకుంట్ల రాజమౌళి, విఎన్ మూర్తి, కిరణ్, చిన్న, పాల్గొన్నారు.



# మతోన్మాద శక్తులకు సవాల్ విసిరిన ప్రబీర్

**-వామ పక్షాలు,అభ్యుదయ, ప్రగతి శీల శక్తులే లక్ష్యంగా అక్రమ అరెస్టులు**

**-అక్రమ కేసులను ఈడి ,ఐటి ,సిబిఐ ల ద్వారా మోపు తున్న బీజేపీ**

కొత్తగూడెం టౌన్,సూర్య ( మేజర్ న్యూస్) -మతోన్మాద శక్తులకు సవాల్ విసిరిన అలుపెరుగని పోరాట యోధుడు ప్రబీర్ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం శాసన సభ్యులు కునంనేని సాంబశివ రావు అన్నారు. శుక్రవారం జిల్లా సిపిఎం కార్యాలయంలో జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన పుస్తకావిష్కరణ సభలో కూనంనేని మాట్లాడుతూ ఇందిరా గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయం లో పెట్టిన ఎమర్జెన్సీ నుండి నేటి నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న అప్రకటీత ఎమర్జెన్సీ వరకు ఉన్న రాజకీయ, సామాజిక పరిస్థితులను ఈ బుక్ లో వివరించారని అన్నారు. తన యాభై ఏళ్ల వ్యవధి లో రెండు నిరంకుశ ప్రభుత్వాల చేత ప్రబీర్ వేధింపులకు గురయ్యారని అన్నారు. వృత్తి రీత్యా సాంకేతిక నిపుణులుగా,సైన్స్ కార్యకర్త గా పని చేస్తూ రాజకీయాలను అనుసంధానం చేశారని అన్నారు.భోపాల్ గ్యాస్ లీకేజీ దుర్ఘటన సమయం లో లీకేజీ కారణాలను వెలికితీసి బాధితల తరపున పోరాటం చేసిన నిపుణులలో ఒకరని అన్నారు.దేశ సార్వభౌమత్వం,ప్రజాస్వామ్య లౌకిక పరిరక్షణకి దోహద పడతయని అన్నారు.పుస్తక అనువాదకులు బోడపట్ల రవీందర్ మాట్లాడుతూ సాఫ్ట్ వ్వేర్ రంగం లో, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని దృష్టిలో పెట్టుకొని నేటి మీడియా తీరు తెన్నులలో వచ్చిన మార్పులను, ప్రింట్ మీడియాకి ఒకప్పుడు ఉన్న ప్రాధాన్యత ఇప్పుడు లేదని గ్గుర్తించ్చిన ప్రబీర్ న్యూ స్ క్లిక్ పేరుతో ఒక ఆన్ లైన్ వార్త సంస్థని స్టాపించారన్నారు.మహారాష్ట్ర లో జరిగిన రైతాంగ లాంగ్ మార్చ్ సమయం లోనూ,డిల్లీ నగరం లో ఏడాదికి పైగా కొనసాగ్గిన రైతాంగ ముట్టడి లోనూ ఒక వార్త సంస్థ గ్గా న్యూస్ క్లిక్ మంచి పాత్ర పోషించిందన్నారు.మోడీ ప్రభుత్వానికి ఇది కంతగింపుగా తయారై 2021 లోనే ఎన్ఫోర్స్ మెంట్ డైరాక్టరెట్ న్యూస్ క్లిక్ కార్యాలయం పైన, ప్రబీర్ నివాసం పైన దాడి చేసి సోదా నిర్వహించిందని అన్నారు. అక్రమంగా అరెస్ట్ చేసి,కేసులు నమోదు చేసి,18 నెలలుగా తీహార్ జైలు లో నిర్బంధించారని అన్నారు.ప్రబీర్ కి సంఘీభావంగా మనం అంత నిలబడాలని అన్నారు.అనంతరం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, సిపిఐ ఎంఎల్ చంద్రన్న వర్గం జిల్లా నాయకులు సురేందర్,ఐలు జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్ లు మాట్లాడుతూ ప్రబీర్ జీవిత్యా న్ని ఆదర్శంగా తీసుకుని పని చేయాలని,మోడీ మూడవసారి ప్రధాని అయితే ఇప్పుడు కొనసాగు తున్న నిర్బంధం మరింత ఉదృత్యం అవ్వుత్తుందని అన్నారు. రాజ్యాంగ మూల స్తంభాలుగా ఉన్న ప్రజాస్వామ్యం, లౌకిక, సామాజిక న్యాయం, సమాఖ్య వ్యవస్థ లకు ఉనికి లేకుండా పొత్యుందని, ఒకే మతం, ఒకే దేశం,ఒకే ఎన్నిక అనే ఆర్ఎస్ఎస్ లక్ష్యం అమలులో అలుపే లేకుండా పని చేస్తారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి ఓటమే లక్ష్యంగా పని చేయాలని అన్నారు.ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు ప్రబీర్ పుర్కాయస్త్య రాసిన అలుపెరుగని పోరాటం పుస్తకావిష్కరణ చేశారు.ఈ కార్యక్రమం లో నవతెలంగాణ బుక్ హౌస్ ఎడిటర్ కె.అనందచారి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.జె.రమేష్,జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, కొండపల్లి శ్రీధర్,నబీ, దొడ్డ రవి కుమార్, భూక్యా రమేష్, వీర్ల రమేష్,రచయితలు, కవులు మండవ సుబ్బారావు, సిరం సెట్టి కాంతరావు,రాజేందర్, పుల్లయ్య, చార్వాక, పార్టీ నాయకులు యు.నాగేశ్వర్ రావు, డి.వీరన్న, కృష్ణ, సత్య, వాణి దితరులు పాల్గొన్నారు.






## కాంట్రాక్టు కార్మికులకు క్యాంటీన్ సౌకర్యం కల్పించాలి- సిఐటియు

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్న్యూస్) - కాంట్రాక్టు కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచి కార్యదర్శి వినియోగించాలి శ్రీనివాస్, సిఐటియు పట్టణ కన్వీనర్ డి. వీరన్న , వై. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్తగూడ ఏరియా సివిల్ కేజిఎఫ్ రామకృష్ణ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా విజయగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ రుద్రంపూర్ సివిల్ డిపార్ట్మెంట్లో సుమారు 40 మందికి పైగా కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని వీరికి మౌలిక సదుపాయాలు యైన క్యాంటీన్ సౌకర్యం లేదని తెలిపారు. ఎదురుగా ఉన్న ఎస్పిసి డిపార్ట్మెంట్లో ప్రక్కన ఉన్న ఆర్. సిహెచ్పి, జీ.ఎం. ఆఫీస్ లో క్యాంటీన్ సౌకర్యం కలదని వివరించారు. ఈ సంవత్సరం ఎండలు తీవ్రంగా ఉండడంతో కాంటాక్ట్ కార్మికులకు పనివేళలో ఇబ్బందిగా ఉందని, ఎండల తీవ్రతకు స్వస్థతకు, అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని తక్షణమే వీరికి ఓఆర్ఎస్. ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు టీం వరకు చేసే చోట కూలింగ్ వాటర్ టిన్ ఏర్పాటు చేయాలని యాజమాన్యాన్ని కోరారు. దీనికి యాజమాన్యం సానుకూలంగా స్పందించి ఏర్పాటు చేయుటకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాకయ్య, రాజేందర్ , కుమార్, విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.



## బినామీ కాంట్రాక్టర్లుగా మారుతున్న అధికారులను స్థానభ్రంశం చేయాలి

**- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) -సింగరేణి భవిష్యత్తును ప్రశ్నార్ధకంగా మారుస్తున్న సింగరేణి అధికారులని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు పేర్కొన్నారు. సింగరేణిలో ప్రైవేటీకరణ పేరుతో ఓపెన్ కాస్ట్ లలో బొగ్గుతో సహా అనేక వివిధ రకాల పనులు కాంట్రాక్ట్ కు ఇస్తున్నారన్నార.ఈపి ఆపరేటర్స్, డ్రైవర్స్ ను కూడా కాంట్రాక్ట్ కార్మికులను తీసుకొచ్చి పని చేయించాలని యజమాన్యం ప్రయత్నిస్తోందని, దీనివల్ల సింగరేణికి ఇంకా ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఈ విధంగా ప్రైవేటు చేసుకుంటూ పోతే భవిష్యత్తులో ప్రైవేటు వాళ్ళ మీదనే పూర్తిగా సింగరేణి ఆధార పడాల్సి వస్తుందని, ఇది సింగరేణి భవిష్యత్తుకు ప్రమాదకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది ఉన్నతాధికారులు సింగరేణిలో సుదీర్ఘకాలం పనిచేస్తూ బినామీ కాంట్రాక్టర్లుగా మారుతూ తమ ఇష్టానుసారం ఓపెన్ కాస్ట్ లలో ప్రైవేటీకరణను ప్రోత్సాహిస్తూ లబ్ధి పొందుతున్నారని ఆరోపించారు. ఇట్లాంటి వారి వల్ల ఇటు కంపెనీకి అటు కార్మికులకు రెండు విధాలుగా నష్టం జరుగుతుందన్నారు. కాబట్టి ఇట్లాంటి వారిని వెంటనే స్థానభ్రంశం చేసి వారిపై ఎంక్వయిరీ వేసి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే సింగరేణిలో డంపర్లకు, డోజర్లకు సంబంధించిన టైర్లు కొనటానికి కూడా చొరవ చూపకుండా కోట్లాది రూపాయల యంత్రాలను నిరుపయోగంగా ప్రక్కన పెట్టి ప్రైవేటు వారిని ప్రోత్సహించే పద్ధతిలో చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఒక ప్రక్కన యంత్రాల వినియోగంలో సరిగ్గా ఉపయోగించుకోకుండా మరో ప్రక్కన ప్రైవేటు వారికి అవకాశం కల్పించే విధంగా యజమాన్యం చర్యలు ఉంటున్నాయని దీనిపై కూడా తక్షణమే సింగరేణి వ్యాప్తంగా ఈ చర్యలపై తగిన విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకొని సింగరేణి యాజమాన్యం టైర్ల కొనుగోలుకు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## గతంలో మనతో ఉన్న నాయకులను కలుపుకుంటే ఉపయోగం ఉంటుంది.. మంత్రి తుమ్మల.



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) మండల పరిధిలోని వడ్ల గూడెం గ్రామ రహదారిలో ఉన్న దుర్గ మల్లేశ్వర స్వామి గట్టు ఆలయం వద్ద జరిగిన కార్యకర్తల సమావేశంలో వ్యవసాయ, పట్టు పరిశ్రమలు శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో మనతో కలిసి ఉండి ప్రస్తుతం బయట పార్టీల్లో ఉన్న కీలక నేతలను కలుపుకుపోవడంలో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలకు బలం చేకూరుతుందని అందరూ కలిసి మాట్లాడుకుని నిర్ణయం తీసుకుంటే లాభం చేకూరుతుందని అన్నారు మరలా మనతో కలిసి నడవడానికి ముందుకు వస్తే నాకు ఎటువంటి అభ్యంతరం లేదని కాకపోతే పార్టీ కోసం పని చేసే కార్యకర్తలు నాయకులు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు ఈ క్రమంలోనే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న చాలామంది నాయకులతో గతంలో పనిచేసిన కీలక నేతలు ప్రస్తుతం వేరే పార్టీలో ఉండటంతో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన నిర్ణయాన్ని నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు ముందు వెల్లబుచ్చారు బయట ఉన్న కొంత మంది కీలక నేతలను మరలా కలుపుకొని పార్టీలోకి ఆహ్వానిస్తే ప్రస్తుతం జరగబోయే ఎన్నికలకు మేలు జరుగుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు